News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :351 | ఖమ్మం | సోమవారం ఫిబ్రవరి 3, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## కేంద్రానిది సవతి తల్లి ప్రేమ

- బడ్జెట్‌లో తెలంగాణకు ఇచ్చింది గుండు సున్నా
- కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, సంజయ్‌లు రాజీనామా చేయాలి
- కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులు పోరాటానికి మాతో కలిసి రావాలి
- కాంగ్రెస్ ధర్నాలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ పిలుపు



"తెలంగాణ చిన్న రాష్ట్రమైనా దేశ జీడీపీకి 5.1% సమకూరుస్తోంది. అందులో కనీసం 2.1 శాతమైనా తిరిగి రావడం లేదు. ఇది సవతి తల్లి ప్రేమకాకపోతే మరేంటి? కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ఉటంకించిన 'దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్' అనే గురజాడ మాటలకు తూట్లు పొడిచారు. బడ్జెట్‌లో కొన్ని రాష్ట్రాలకే అధిక నిధులు కేటాయించి, తెలంగాణకు మొండిచేయి చూపారు. ఇది ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం" అని పీసీసీ

వివరాలు 2లో..

## ప్రధాని ఆకాంక్ష వల్లే భారీ పన్ను రాయితీ

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్



దిల్లీ: 'ప్రజల కోసం, ప్రజల చేత, ప్రజలే తీసుకొచ్చిన బడ్జెట్ ఇది' అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అభివర్ణించారు. 2025-26 బడ్జెట్‌లో మధ్యతరగతి ఆదాయ వర్గానికి ప్రధానంగా ఉద్యోగులకు ఊరట

వివరాలు 2లో..



# బీసీ జనాభా 46.25 %

## కులగణన సర్వేలో తేలిన లెక్క

కేబినెట్ సబ్ కమిటీ ముందుకు రిపోర్టు

ఇవాళ, రేపు సీఎం, మంత్రుల చర్చ
ఈనెల 5న రాష్ట్ర కేబినెట్ భేటీ
అదే రోజు మధ్యాహ్నం
అసెంబ్లీ ప్రత్యేక సమావేశం
బీసీ కోటాపై తీర్మానం
ఎన్నికల నిర్వహణకు సిద్ధమవుతున్న ఈసీ
మార్చి 20 నాటికి లోకల్‌బాడీ
ఎలక్షన్స్ పూర్తిచేయాలని ప్లాన్

వివరాలు 2లో..

- ఎస్సీలు 17.43జీ ఎస్టీలు: 10.45.. ఓసీలు 15.79 శాతం..
- ఉపసంఘానికి చేరిన సమగ్ర కుటుంబ సర్వే నివేదిక
- తెలంగాణ సామాజిక ఆర్థిక సర్వే చరిత్రాత్మకం
- సమగ్ర సామాజిక న్యాయానికి ఇది పునాది
- బీసీ సబ్‌కమిటీ ఛైర్మన్, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

## 2028లో బీసీ సీఎం ఖాయం

- రాజకీయ యుద్ధభేరి సభలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న
- ఐకమత్యంతో ముందుకు సాగాలి: ఆర్.కృష్ణయ్య



"తెలంగాణ రాష్ట్రానికి బీసీలే ఓనర్లు. వరంగల్ వేదికగా చెబుతున్నా.. మా ఓట్లతో మేం గద్దెనెక్కుతాం.. మీరు దిగిపొండి.. 2028 ఎన్నికల్లో ఈ రాష్ట్రానికి బీసీ ముఖ్యమంత్రి ఖాయం. తెలంగాణకు చివరి ఓసీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డే" అని శాసనమండలి సభ్యుడు తీన్మార్ మల్లన్న వ్యాఖ్యానించారు.
హనుమకొండ

వివరాలు 2లో..

## కోడ్ పేరిట పథకాలను ఆపే కుట్ర

వాటిని అమలు చేశాకే ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లాలి: హరీశ్‌రావు



"ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కోడ్ పేరుతో సంక్షేమ పథకాలను ఆపేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోంది. హామీ ఇచ్చిన పథకాలన్నీ అమలు చేశాకే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలి" అని మాజీ మంత్రి టి.హరీశ్‌రావు స్పష్టంచేశారు. ఇప్పటికే కాంగ్రెస్‌కు ఒకసారి ఓట్లేసి మోసపోయారని, మళ్లీ అలాంటి పొరపాటు చేయరాదని ప్రజలకు సూచించారు.

వివరాలు 2లో..

## మేం వాళ్లకే భయపడలేదు... ఈ పెద్దిరెడ్డి ఎంత!



- పుంగనూరు నియోజకవర్గంలో జనసేన సభ
- సోమల గ్రామంలో జనంలోకి జనసేన సభ
- హాజరైన నాగబాబు
- పెద్దిరెడ్డి కాదు... ఇంకే రెడ్డి వచ్చినా భయపడేది లేదంటూ వ్యాఖ్యలు

వివరాలు 2లో..

## బాబా రాందేవ్ పై అరెస్ట్ వారెంట్..

- పతంజలి ఎండీ ఆచార్య బాలకృష్ణపైనా జారీ
- తప్పుడు ప్రకటనల కేసులో కోర్టు ఆదేశాలు
- ఈ నెల 15న మరోసారి కేసు విచారించనున్న కేరళ కోర్టు

వివరాలు 2లో..

ప్రముఖ యోగా గురువు బాబా రాందేవ్ పై కేరళ కోర్టు నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. బాబా రాందేవ్ సహచరుడు, పతంజలి ఆయుర్వేద సంస్థ ఎండీ ఆచార్య బాలకృష్ణ పైనా వారెంట్ ఇష్యూ చేసింది. పతంజలి ఆయుర్వేద ఉత్పత్తులకు సంబంధిం చిన ప్రకటనలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని, అవాస్తవాలను ప్రచారం చేశారని ఆరోపణలు వచ్చాయి. దీనికి సంబంధించి కేరళ డ్రగ్ ఇన్ స్పెక్టర్ వారిద్దరిపై కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగా పాలక్కాడ్ కోర్టు బాబా రాందేవ్ కు, ఆచార్య బాలకృష్ణకు గతంలో నోటీసులు పంపించింది. ఈ నెల 1న విచారణకు స్వయంగా హాజరుకావాలని ఆదేశించింది. అయితే,



## టారిఫ్ వార్

- మెక్సికో, కెనడా, చైనాలపై సుంకాల కొరడా
- రెండు పొరుగుదేశాల సరకులపై 25% టారిఫ్
- చైనా నుంచి దిగుమతులపై 10%
- ఉత్తర్వు జారీ చేసిన అమెరికా అధ్యక్షుడు
- ఫెంటానిల్ రవాణా, అక్రమ వలసలను అడ్డుకునేందుకేనని వెల్లడి
- ప్రతీకార చర్యలకు సై అన్న ట్రూడో, షీన్‌బామ్
- ట్రంప్ చర్యతో పెరగనున్న ద్రవ్యోల్బణం!
- ప్రపంచవ్యాప్తంగా ప్రతికూల ప్రభావాలు ఉండొచ్చంటున్న విశ్లేషకులు


వివరాలు 2లో..



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీ వాణిజ్య యుద్ధానికి తెరలేపారు! ముందునుంచీ హెచ్చరిస్తున్నట్టుగానే తమ పొరుగుదేశాలైన మెక్సికో, కెనడాలతోపాటు చైనాపైనా సుంకాల కొరడా ఝుళిపించారు. దీర్ఘకాలిక మిత్రదేశాలైన కెనడా, మెక్సికోల నుంచి తాము దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై 25% చొప్పున, చైనా నుంచి వచ్చే అన్ని ఉత్పత్తులపై 10% సుంకం విధిస్తూ తాజాగా కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేశారు. అమెరికాలోకి ఫెంటానిల్ అక్రమ రవాణాను, అక్రమ వలసలను అడ్డుకునేందుకే తాను ఈ చర్యకు ఉపక్రమించినట్లు ప్రకటించారు. మెక్సికో, కెనడా, చైనా..

## భువనేశ్వరి, బాలయ్య మధ్య నలిగిపోతున్నాను... చంద్రబాబు చమత్కారం

- బాలకృష్ణకు పద్మభూషణ్
- తన ఫాంహౌస్ లో ఫ్యామిలీ పార్టీ ఏర్పాటు చేసిన నారా భువనేశ్వరి
- హాజరైన చంద్రబాబు
- ఆద్యంతం ఉల్లాసంగా కార్యక్రమం



వివరాలు 2లో..

## తెలంగాణకు నిధులు ఎందుకు కేటాయించలేదు..

## బడ్జెట్ కేటాయింపుల విషయంలో పునరాలోచించండి




తెలంగాణకు నిధులు కేటాయించే విషయంలో అన్యాయం చేసిందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అనేకసార్లు ఢిల్లీ వెళ్లిన ప్రతి సందర్భంలో ప్రధానిని.. కేంద్ర మంత్రులను కలిసి తెలంగాణకు సాయం చేయాలని కోరినా ... బడ్జెట్ ప్రవేశపెట్టేటప్పుడు .. తెలంగాణపై రాజకీయ కక్ష ధోరణిని కేంద్రం కొనసాగించిందన్నారు. విద్యా పరంగా కాని.. ఎయిర్ పోర్టుల విషయంలో కాని.. చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న ప్రాజెక్ట్‌లకు నిధులను ఎందుకు కేటాయించలేదని మంత్రి శ్రీధర్ బాబు ప్రశ్నించారు

వివరాలు 2లో..

# బీసీ జనాభా 46.25 %

రాష్ట్రంలో బీసీ జనాభా 46.25 శాతంగా లెక్క తేలింది. ఎస్సీలు 17.43%, ఎస్టీలు 10.45, ఓసీలు 15.79 శాతం మంది ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. ఈ అంశంపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఛైర్మన్‌గా ఉన్న బీసీ ఉపసంఘానికి ప్రణాళికశాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, నోడల్ అధికారి అనుదీప్ దురిశెట్టి సర్వే నివేదికను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో ఉప సంఘం వైస్ ఛైర్మన్ దామోదర్ రాజనర్సింహ, సభ్యులు పొన్నం ప్రభాకర్, సీతక్కలతో కలిసి మంత్రి ఉత్తమ్ విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో సమగ్ర సామాజిక న్యాయం చేసేందుకు చారిత్రక అడుగు పడిందని ఉత్తమ్ ప్రకటించారు. సామాజిక, ఆర్థిక, కులగణన కోసం సమగ్ర కుటుంబ సర్వే చేయాలని నిర్ణయించిన ఏడాదిలోగా పూర్తి నివేదికను సిద్ధం చేశామని తెలిపారు. నివేదికపై ఈ నెల 4న మంత్రి మండలి ఆమోదం తీసుకుని, అదే రోజు శాసనసభలో చర్చిస్తామని వెల్లడించారు. రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలు, పేదలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ సర్వే నివేదిక, డేటా ఆధారంగా పేదలకు సంక్షేమ పథకాలు, రాజకీయాలు, విద్య తదితర రంగాల్లో అవకాశాలు కల్పిస్తామని, సంక్షేమ కార్యక్రమాల్ని సమర్థంగా పునర్నిర్మాణం చేస్తామని వెల్లడించారు.

**స్వల్ప సమయంలో.. తక్కువ ఖర్చుతో పూర్తి**

"స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి పదేళ్లకోసారి జనగణన చేసినప్పటికీ అందులో కులగణనను చేర్చలేదు. మొన్నటి ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రజలకు ఇచ్చిన హామీని మా ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చింది. ఆయన సూచనలు పరిగణనలోకి తీసుకుంటూ చారిత్రక నిర్ణయంతో కులగణన చేసింది. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రోజువారీ దీనిపై సమీక్ష చేస్తూ ఎప్పటికప్పుడు అవసరమైన సూచనలు చేశారు. ఈ నివేదికలో వెల్లడైన డేటా ఆధారంగా సంక్షేమ పథకాలకు పునాదులు వేసినట్లయింది. కులసర్వే కోసం గత ఏడాది ఫిబ్రవరి 4న నిర్ణయం తీసుకుని, 16న శాసనసభ తీర్మానం చేసింది. సరిగ్గా ఏడాదిలోపు నివేదికను తీసుకువచ్చాం. ఈ సర్వేలో 1,03,889 మంది గణకులు పాల్గొన్నారు. కేవలం 50 రోజుల వ్యవధిలో నివేదిక వచ్చింది. సర్వేలో 96.9 శాతం మంది (3.54 కోట్ల మంది) పాల్గొన్నారు. సర్వేకు అందుబాటులో లేకపోవడంతో 3.1 శాతం (16 లక్షల మంది) దూరంగా ఉన్నారు. ఈ సర్వే కార్యక్రమాన్ని వేగంగా, సమగ్రంగా పూర్తిచేసిన సీఎస్, ప్రణాళికశాఖ అధికారులు, సిబ్బంది, గణకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నా. ఈ సర్వే దేశంలోనే సామాజిక, చారిత్రక నిర్ణయంగా నిలిచిపోనుంది. సర్వేకు సిబ్బంది వెళ్లినప్పుడు 1.03 లక్షల గృహాలకు తలుపులు వేసి ఉన్నాయి.. 1.68 లక్షల కుటుంబాలు సర్వేలో పాల్గొనేందుకు సంకోచించడం, 84,137 గృహాలు నివాసేతరంగా ఉండటం వంటి పరిణామాలు ఎదురయ్యాయి. సందేహాలు వ్యక్తం చేసిన వారికి అవగాహన కల్పించి సర్వే చేశాం. బిహార్‌లో కులగణనకు ఆరు నెలల వ్యవధి పట్టింది, రూ.500 కోట్లు ఖర్చు అయింది. కానీ తెలంగాణ ప్రభుత్వం 50 రోజుల వ్యవధిలోనే తక్కువ ఖర్చుతో సర్వే పూర్తి చేసింది. ఇది ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవనుంది" అని ఉత్తమ్ తెలిపారు.

**బలహీనవర్గాల గొంతుక ఈ నివేదిక : పొన్నం**

బీసీ ఉద్యమ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు ఇది. సర్వేపై కొందరు అనేక రకాలుగా దుష్ప్రచారం చేశారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో చేసిన ఈ సర్వేకు ప్రజలు సహకరించి సమగ్ర సమాచారం ఇచ్చారు. సర్వే చేసేందుకు అవసరమైన మానవవనరులు బీసీ కమిషన్‌కు లేనందున ఆ బాధ్యతను ప్రణాళికశాఖకు అప్పగించాం. బలహీనవర్గాల గొంతుకగా ఈ నివేదిక నిలుస్తుంది.

**సమగ్ర ప్రణాళికతో పూర్తిచేశాం**

సామాజిక ఆర్థిక సర్వే నివేదికను ప్రభుత్వానికి అందించాం. సర్వే కోసం సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లి గడువులోగా వేగంగా పూర్తిచేశాం. కర్ణాటక, బిహార్‌లో చేపట్టిన వివిధ సర్వేలను అధ్యయనం చేశాం. సర్వే కోసం 150 కుటుంబాల్ని ఒక బ్లాక్‌గా విభజించాం. మొత్తం 94,261 బ్లాక్‌లకు... 94,863 ఎన్యుమరేటర్లను నియమించాం. వీరికి 9,628 మంది పర్యవేక్షకులుగా వ్యవహరించారు. సర్వేను పూర్తిచేయడంలో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించారు. తొలుత కొన్ని గ్రామాలను పైలట్ ప్రాజెక్టు కింద సర్వే చేసి.. అక్కడ ఎదురైన అనుభవాల ఆధారంగా ప్రశ్నావళి రూపొందించాం. సర్వే పూర్తయిన తరువాత 70 వేల మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించి, 30 రోజుల్లో డేటాను డిజిటైజ్ చేసి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చాం. డిజిటైజేషన్‌కు అవసరమైన మౌలిక సదుపాయాలను సెంటర్ ఫర్ గుడ్‌గవర్నెన్సు కల్పించింది. ఈ నివేదికను పూర్తిగా సమీక్షించి, మంత్రిమండలి సమావేశం నాటికి సిద్ధం చేయాలని ప్రణాళికశాఖను ఉపసంఘం ఆదేశించింది.

# టారిఫ్ వార్

- మొదటి పేజి తరువాయి

అమెరికాకు అతిపెద్ద వాణిజ్య భాగస్వామ్య దేశాలు కావడం గమనార్హం. తాజా పరిణామంతో ఉలిక్కిపడ్డ మెక్సికో, కెనడా.. ప్రతీకార చర్యలకు రంగం సిద్ధం చేసుకుంటున్నాయి. అమెరికా ఉత్పత్తులపై తామూ 25% సుంకం విధించనున్నట్లు కెనడా ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో ప్రకటించారు. వాషింగ్టన్‌పై ప్రతీకార సుంకాలు విధించేందుకు సిద్ధమని మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్ ఉద్ఘాటించారు. అమెరికాపై ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో)లో ఫిర్యాదు చేస్తామని చైనా తెలిపింది. ట్రంప్ తాజా చర్యతో అక్రమ వలసలు, ఫెంటానిల్ రవాణా కట్టడయ్యే అవకాశాలు ఎంతమేరకు ఉన్నాయన్న సంగతి పక్కనపెడితే.. ద్రవ్యోల్బణానికి రెక్కలొచ్చే ముప్పు మాత్రం అధికంగా పొంచి ఉందని సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. నిత్యావసరాల ధరలు మరింత పెరిగి, అమెరికన్లకు కష్టాలు రెట్టింపవ్వొచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. అమెరికా చర్యకు ఇతర దేశాలూ దీటుగా స్పందిస్తే.. ఈ వాణిజ్య యుద్ధం ప్రపంచవ్యాప్తంగా ప్రతికూల ప్రభావాలు చూపే ముప్పుందని అంచనా వేస్తున్నారు.

**కెనడా ఇంధన ఉత్పత్తులపై 10 శాతమే..**

తాజా సుంకాల విధింపునకు వీలుగా ట్రంప్ తొలుత జాతీయ ఆర్థిక ఆత్యయిక స్థితి విధించారు. ఆపై అంతర్జాతీయ ఆత్యయిక ఆర్థిక అధికారాల చట్టం (ఐఈఈపీఏ) ప్రకారం తన అధికారాలను ఉపయోగిస్తూ మెక్సికో, కెనడా, చైనా ఉత్పత్తులపై అసాధారణ రీతిలో సుంకాలు విధించారు. మంగళవారం నుంచి ఇవి అమల్లోకి వస్తాయి. "అమెరికన్లను రక్షించేందుకు ఈ సుంకాలు అవసరం. ఫెంటానిల్ అక్రమ తయారీ, ఎగుమతిని అడ్డుకునేలా మెక్సికో, కెనడా, చైనాలపై ఇవి ఒత్తిడి పెంచుతాయి. కెనడా, మెక్సికోల నుంచి అక్రమ వలసలు తగ్గేలా చూస్తాయి" అని ట్రంప్ 'ట్రూత్ సోషల్' వేదికగా పేర్కొన్నారు. కెనడా నుంచి దిగుమతి చేసుకునే చమురు, సహజవాయువు, విద్యుత్తుపై మాత్రం 10% సుంకమే విధించనున్నట్లు ట్రంప్ ఉత్తర్వులో పేర్కొన్నారు. తాజా ఆదేశాలకు ఏ దేశమైనా ప్రతీకార చర్యలకు దిగితే.. సుంకాలను అమెరికా అధ్యక్షుడు మరింతగా పెంచేందుకు వీలుగా అందులో ప్రత్యేక నిబంధనను పొందుపరిచారు. తాజా ఆదేశాలతో అమెరికన్లు కొంత ఇబ్బందిపడే అవకాశాలున్నాయని ట్రంప్ ఆదివారం పేర్కొన్నారు. అయితే అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా నిలబెట్టేందుకు ఈ ఇబ్బందులను తట్టుకోక తప్పదని వ్యాఖ్యానించారు. తమ దేశంతో వాణిజ్య మిగులు లేకపోతే.. కెనడా మనుగడే సాధ్యం కాదని ట్రంప్ అన్నారు.

**సాయానికి ఇదా ప్రతిఫలం?: ట్రూడో**

ట్రంప్ తాజా చర్యపై కెనడా ప్రధాని ట్రూడో విచారం వ్యక్తం చేశారు. అఫ్గానిస్థాన్‌లో అమెరికా సేనలకు మద్దతుగా తమ దేశ బలగాలూ పోరాడిన సంగతి గుర్తుచేశారు. కార్చిచ్చులు, హరికేన్ల ప్రభావంతో అమెరికా ఇబ్బంది పడినప్పుడు తాము అండగా నిలిచామని తెలిపారు. తాము చేసిన సాయానికి ప్రతిఫలం ఇదా అని ప్రశ్నించారు. అమెరికా నుంచి దిగుమతి చేసుకునే ఆల్కహాల్, పండ్లు సహా 15,500 కోట్ల డాలర్ల ఉత్పత్తులపై తాము కూడా 25% సుంకం విధించనున్నట్లు ప్రకటించారు. ఇందులో 3 వేలకోట్ల డాలర్ల విలువైన ఉత్పత్తులపై మంగళవారం నుంచి, మిగిలినవాటిపై 21 రోజుల తర్వాత సుంకం అమల్లోకి వస్తుందని తెలిపారు. ఆల్కహాల్, దుస్తులు, బూట్లు, గృహోపకరణాలు, ఫర్నీచర్ సహా పలు ఉత్పత్తులు 25% సుంకం పరిధిలోకి వస్తాయని చెప్పారు.

**మేం తలవంచబోం: షీన్‌బామ్**

తాజా పరిణామంపై మెక్సికో అధ్యక్షురాలు షీన్‌బామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నేర ముఠాలకు మెక్సికో ప్రభుత్వం అండగా నిలుస్తోందంటూ ట్రంప్ చేసిన ఆరోపణలను తోసిపుచ్చారు. స్వదేశీ ప్రయోజనాలను పరిరక్షించేలా అమెరికాపై ప్రతీకార చర్యలకు దిగాలని ఆర్థిక మంత్రిని తాను ఇప్పటికే ఆదేశించినట్లు చెప్పారు. అమెరికాలో ఫెంటానిల్ వాడకాన్ని కట్టడి చేయాలన్నది ట్రంప్ ఉద్దేశమైతే.. దేశీయంగా అందుకు తగ్గ చర్యలు తీసుకోవాలే తప్ప, ఇతర దేశాలపై సుంకం విధించడం సరికాదంటూ మండిపడ్డారు. తామెప్పుడూ తలవంచబోమని స్పష్టం చేశారు. మరోవైపు- కెనడాలోని బ్రిటిష్ కొలంబియా ప్రావిన్సులో ప్రభుత్వ దుకాణాల నుంచి అమెరికా ఆల్కహాల్ బ్రాండ్లను తొలగించాలని ఆదేశాలు జారీ అయ్యాయి.

**అమెరికన్లలోనూ గుబులు!**

ట్రంప్ ఉత్తర్వుపై అమెరికన్లలోనూ వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రస్తుత ఆదేశాలతో దేశీయంగా ఇంధన ధరలు పెరిగే ముప్పుందంటూ అమెరికా పెట్రోలియం ఇన్‌స్టిట్యూట్ పెదవి విరిచింది. ట్రంప్ చర్యను అమెరికా ఛాంబర్ ఆఫ్ కామర్స్ కూడా విమర్శించింది. ప్రస్తుత పరిణామంతో అమెరికా ఆర్థిక వృద్ధి మందగించే అవకాశాలున్నాయని యేల్‌లోని బడ్జెట్ ల్యాబ్ విశ్లేషించింది. తాను అధికారంలోకి వస్తే నిత్యావసరాలు, గ్యాసోలిన్, వాహనాలు, ఇళ్లు, ఇతర సరకుల ధరలు తగ్గిస్తానని ఎన్నికల ప్రచారంలో ట్రంప్ పదేపదే హామీ ఇచ్చారు. కానీ ప్రస్తుత వాణిజ్య యుద్ధం బెడిసికొడితే అమెరికాలో ధరలు భారీగా పెరిగే ముప్పుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ట్రంప్ తాజా ఉత్తర్వును డెమోక్రాట్లు తప్పుబట్టారు. అయితే- దేశ భద్రత గురించి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తాజా ఆదేశాలతో ట్రంప్ నిలబెట్టుకున్నట్లయిందని ఆయన మద్దతుదారులు చెబుతున్నారు. ఐరోపా యూనియన్ (ఈయూ) నుంచి దిగుమతి చేసుకునే కంప్యూటర్ చిప్‌లు, ఉక్కు, చమురు, సహజవాయువు, రాగి, ఔషధాలు తదితరాలపైనా సుంకాలు ఉంటాయని ట్రంప్ సూచనప్రాయంగా తెలిపిన సంగతి గమనార్హం.

**సుంకాలతో బెదిరింపులు తగవు: చైనా**

ట్రంప్ చర్యపై చైనా వాణిజ్య మంత్రిత్వశాఖ మండిపడింది. దాన్ని డబ్ల్యూటీవోలో సవాలు చేస్తామని ప్రకటించింది. తమ దేశ ప్రయోజనాలు, హక్కులను కాపాడుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. ఇతర దేశాలను సుంకాలతో ప్రతిసారీ బెదిరించకుండా, ఫెంటానిల్ లాంటి సమస్యలను సొంతంగా పరిష్కరించుకోవాలని అమెరికాకు చైనా హితవు పలికింది.

## ప్రధాని ఆకాంక్ష వల్లే
# భారీ పన్ను రాయితీ

- మొదటి పేజి తరువాయి

కల్పిస్తూ రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇవ్వడం వెనక ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్ష బలంగా ఉన్నట్లు మంత్రి తెలిపారు. తమ (ఆర్థిక) శాఖ ఉన్నతాధికారులనే ఈ విషయమై ఒప్పించేందుకు కష్టపడ్డానని పేర్కొన్నారు. తాము నిజాయతీగా పన్ను చెల్లిస్తున్నామని.. అయితే అధిక ధరల వల్ల 'కావాల్సినవి కొనుగోలు చేసుకోలేకపోతున్నామనే' మధ్య తరగతి ప్రజల ఆవేదన తమను కదిలించిందన్నారు. 'నేను ఎక్కడికి వెళ్లినా వినిపించే పదం పన్ను చెల్లింపులు. మేం నిజాయతీగా పన్ను చెల్లిస్తూ, దేశానికి సేవ చేయాలనుకుంటున్నాం. మరి మీరు మా కోసం ఏం చర్యలు తీసుకుంటారు?' అని మధ్యతరగతి ప్రజలు ప్రశ్నించేవారు. ఈ విషయంపై ప్రధాని మోదీతో చర్చలు జరిపాను. ఆయన మార్గనిర్దేశంతో భారీ పన్ను రాయితీ ప్రతిపాదనను బడ్జెట్లో తీసుకొచ్చామని మంత్రి స్పష్టం చేశారు.

**అధికారులు ఎందుకు సందేహించారంటే..**

ప్రజలకు పన్ను ఉపశమనం కల్పించేందుకు ప్రధాని వెంటనే సంకల్పించినా.. ఆర్థిక శాఖలోని ఉన్నతాధికారులు, కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి (సీబీడీటీ) అధికారులను ఒప్పించడానికి కాస్త సమయం పట్టిందని నిర్మలా సీతారామన్ తెలిపారు. వ్యక్తిగత ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని రూ.12 లక్షల వరకు పెంచితే, ప్రభుత్వానికి పన్నుల రూపంలో వచ్చే ఆదాయం తగ్గుతుందని ఆందోళనను అధికారులు వెలిబుచ్చారని పేర్కొన్నారు. సంక్షేమం, ఇతర పథకాలకు అవసరమైన డబ్బు సర్దుబాటుకు ఇబ్బంది ఎదురయ్యే అవకాశం ఉందన్నది వారి అభిప్రాయంగా తెలిపారు.

**8.65 కోట్ల రిటర్నులు దాఖలవుతున్నాయ్**

పన్ను చెల్లించే ఆదాయం ఉన్న మరిందరిని ఆదాయపు పన్ను పరిధిలోకి తెస్తామని ఆర్థిక మంత్రి తెలిపారు. ప్రస్తుతం 8.65 కోట్ల రిటర్నులు దాఖలవుతున్నాయి. టీడీఎస్ చెల్లిస్తున్నా.. రిటర్నులు దాఖలు చేయని వారు కూడా ఈ పరిధిలోకి వస్తే, రిటర్నుల సంఖ్య 10 కోట్లను మించుతుందని వివరించారు. కొత్త పన్ను విధానంలో ప్రస్తుతం ఉన్న రూ.7 లక్షల పన్ను మినహాయింపు పరిమితిని రూ.12 లక్షలకు పెంచడంతో, ఆలోపు వార్షికాదాయం ఉన్న వేతనజీవులు వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఒక్క రూపాయి కూడా పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని గుర్తు చేశారు. శ్లాబులు కూడా సవరించడంతో, వివిధ పన్ను శ్లాబుల్లో ఉన్న వారికి గరిష్ఠంగా రూ.1.1 లక్షల వరకు పన్ను ఆదా అవుతుందని వెల్లడించారు.

# మేం వాళ్లకే భయపడలేదు... ఈ పెద్దిరెడ్డి ఎంత!

- మొదటి పేజి తరువాయి

చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని సోమల గ్రామంలో ఏర్పాటు చేసిన 'జనంలోకి జనసేన' భారీ బహిరంగ సభకు పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు హాజరయ్యారు. ఈ సభలో ఆయన ప్రసంగించారు. ఇక్కడ అందరూ పెద్దిరెడ్డికి భయపడతారు... మీరు కూడా జాగ్రత్త అని కొందరు చెప్పారని నాగబాబు వెల్లడించారు. అయితే... పెద్దిరెడ్డి కాదు... ఇంకే రెడ్డి వచ్చినా తాము భయపడబోమని చెప్పానని తెలిపారు.

"పెద్దిరెడ్డికే కాదు... వాళ్ల నాయకుడు జగన్ కు, జగన్ తండ్రి రాజశేఖర్ రెడ్డికే భయపడలేదు... ఇతనెంత! మేం న్యాయంగా, ధర్మంగా ముందుకెళ్లే పవన్ కల్యాణ్ నాయకత్వంలో పనిచేస్తున్నాం... మాకు పెద్దిరెడ్డి కాదు కదా... సుబ్బారెడ్డి, మరో పిచ్చిరెడ్డి వచ్చినా భయపడేది లేదు" అని నాగబాబు స్పష్టం చేశారు.

పెద్దిరెడ్డి భూ దోపిడీకి పాల్పడ్డాడని, తను దోచుకున్న భూముల రికార్డులు లేకుండా మదనపల్లె తహసీల్దార్ కార్యాలయంలో ఫైళ్లు దగ్ధం చేయించాడని ఆరోపించారు. తగలబడిన ఫైళ్లలో చాలావరకు 22ఏ కింద ఉన్న ప్రభుత్వ భూములకు సంబంధించిన పత్రాలేనని సీఐడీ అధికారులు నిర్ధారించారని వివరించారు. కూటమి ప్రభుత్వంలో, తప్పు చేసిన వాళ్లెవరూ తప్పించుకోలేరని నాగబాబు హెచ్చరించారు. శాసనసభ చుట్టుపక్కలకు రావడానికి కూడా వైసీపీ నేతలకు ధైర్యం సరిపోవడంలేదని నాగబాబు ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో మైక్ ఇవ్వడంలేదని వైసీపీ నేతలు అంటున్నారని, సభకు వస్తే కదా మైక్ ఇచ్చేది లేనిదీ తెలుస్తుంది అని వ్యాఖ్యానించారు. అసెంబ్లీకి వచ్చి గొంతుక వినిపించాలని ఈ సందర్భంగా జగన్ రెడ్డికి కూడా చెబుతున్నానని అన్నారు.

"ఈ పెద్దిరెడ్డి రూ.2 లక్షల కోట్ల అక్రమ ఆస్తులను కూడబెట్టాడు. అన్నిటికన్నా సిగ్గు పడాల్సిన విషయం ఏంటంటే... ఓటర్లు ఓట్లు వేసి గెలిపిస్తే అసెంబ్లీకి వచ్చి నియోజకవర్గ ప్రజల తరఫున నీ గొంతు వినిపించడానికి ధైర్యం చాలని నీకు ఎమ్మెల్యే పదవి దండగ. నీకే కాదు... జగన్ తో కలిపి 11 మంది ఎమ్మెల్యేలు గెలిచి ఉపయోగం ఏముంది? ఎందుకు మీరు శాసనసభకు రాలేకపోతున్నారు?" అంటూ నాగబాబు నిలదీశారు. ఇక, వైసీపీ నేతలు ఇష్టానుసారం మాట్లాడడం మానుకోవాలని అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు చూడాలని హితవు పలికారు. "నోటికొచ్చినట్టు వాగే వైసీపీ సన్నాసులకు చెబుతున్నా... వృద్ధులు, వితంతువుల పింఛన్లు ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు ఇస్తున్నాం. పెంచిన పెన్షన్లను ప్రతి నెల వాళ్ల ఇళ్ల వద్దనే ఇస్తున్నాం. దివ్యాంగులకు రెట్టింపు పెన్షన్లు ఇస్తున్నాం. గత జగన్ ప్రభుత్వం వచ్చిన మొదటి నాలుగు నెలల్లో రూ.250 పెన్షన్ పెంచడం తప్ప వేరే ఏ హామీ అమలు మొదలుపెట్టలేదు" అని నాగబాబు విమర్శించారు. రాజధాని అమరావతికి రూ.15 వేల కోట్లు తెచ్చుకున్నామని, పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం నుంచి రూ.12 వేల కోట్ల నిధులు సంపాదించుకున్నామని వివరించారు. దీపం పథకం ద్వారా 80 లక్షల మంది లబ్ధిదారులకు ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు ఇస్తున్నామని నాగబాబు తెలిపారు. ముఖ్యంగా, రాష్ట్రవ్యాప్తంగా గుంతలు పడిన రోడ్లకు రూ.361 కోట్లతో మరమ్మతులు చేయిస్తున్నామని చెప్పారు. గిరిజన గ్రామాలకు రోడ్లు వేయిస్తున్నామని, గిరిజన ప్రాంతాల్లో అత్యవసర వైద్యం కోసం ఫీడర్ అంబులెన్స్ లు ఏర్పాటు చేశామని వివరించారు.

## తెలంగాణకు నిధులు ఎందుకు కేటాయించలేదు..
# బడ్జెట్ కేటాయింపుల విషయంలో పునరాలోచించండి

- మొదటి పేజి తరువాయి

.తెలంగాణలో మూసీ నదిని ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఎంతో ఉందని... ట్రాఫిక్ సంబంధించి అనేక సమస్యలున్నాయని.. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ను నిర్మించేందుకు కేంద్రం సహకారం కావాలని కోరినా పట్టించుకోలేదన్నారు. విద్యా వ్యవస్థను పటిష్ఠం చేసేందుకు ట్రిపుల్ ఐటీ,ఐఐటి, సైనిక్ కళాశాలలను తెలంగాణలో ఏర్పాటు చేసే విషయంలో కేంద్రం పునరాలోచించాలని మంత్రి శ్రీధర్ బాబు కోరారు.

# బాబా రాందేవ్ పై అరెస్ట్ వారెంట్..

- మొదటి పేజి తరువాయి

జరిగిన విచారణకు వారిద్దరూ హాజరుకాలేదు. దీంతో వారిపై నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ఈ కేసును ఫిబ్రవరి 15న విచారిస్తామని చెబుతూ వాయిదా వేసింది. కాగా, పతంజలి అనుబంధ సంస్థ దివ్య ఫార్మసీకి చెందిన పది ఉత్పత్తులపై ప్రభుత్వం గతంలోనే వేటు వేసింది. ఆ ఉత్పత్తులకు సంబంధించి ప్రసార మాధ్యమాల్లో విడుదల చేసిన ప్రకటనలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని పేర్కొంటూ వాటి తయారీ లైసెన్స్ ను రద్దు చేసింది.

# ఇది భారత బడ్జెట్టా, లేక బీహార్ బడ్జెట్టా?

బీహార్ లో ఈ ఏడాది అసెం బ్లీ ఎన్నికలు జరగనుండడంతో, ఆ రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్ లో అత్యధిక కేటాయింపులు చేశా రని బీజేపీపై విపక్ష కాంగ్రెస్ తీవ్ర విమర్శలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో, తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కూడా తీవ్ర స్థాయిలో స్పందించారు. ఇది భారత బడ్జెట్టా లేక బీహార్ బడ్జెట్టా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు ఒక్క ప్రాజెక్టు కూడా ఇవ్వరా? అని మండిపడ్డారు. మెట్రో రైలు విస్తరణ అంశంపై కిషన్ రెడ్డికి బాధ్యత లేదా? అని జీవన్ రెడ్డి ప్రశ్నించారు. ఇటీవల పసుపు బోర్డు ప్రకటించారని, కానీ బడ్జెట్ లో దానికి సంబంధించి ఎలాంటి నిధులు ప్రకటించలేదని విమర్శించారు.

# కోడ్ పేరిట పథకాలను ఆపే కుట్ర

- మొదటి పేజి తరువాయి

ఆదివారం మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తిమ్మాపూర్‌లో రేణుకా ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపనకు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డితో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా విలేకరులతో హరీశ్ మాట్లాడుతూ... "రేవంత్‌రెడ్డి చెప్పే మాయమాటలు నమ్మరాదు. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన సీఎం మాట తప్పారు. రైతుభరోసా డబ్బులు ఖాతాల్లో పడతాయని జనవరి 26న అన్నదాతలు రాత్రంతా ఎదురుచూసినా సెల్‌ఫోన్లలో టకీటకీ శబ్దమేదీ రాలేదు. కేసీఆర్ పదేళ్లలో తెలంగాణ గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేశారు. వివిధ రకాల వృత్తులను ప్రోత్సహించారు. కాంగ్రెస్ మాత్రం ఉన్న పథకాలను పూర్తిగా బంద్ చేసింది. వారి మోసాలను గుర్తించి ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలి" అని ప్రజలకు పిలుపునిచ్చారు.

# 2028లో బీసీ సీఎం ఖాయం

- మొదటి పేజి తరువాయి

ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన 'బీసీ రాజకీయ యుద్ధభేరి' సభకు ముఖ్య అతిథిగా హాజరైన మల్లన్న ఆవేశంగా ప్రసంగించారు. 'తెలంగాణలో పిడికెడు మంది లేని ఓసీ వర్గాల నుంచి 60 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. రాష్ట్రంలోని 2 కోట్ల మంది బీసీలు.. ఏటా రూ. 1.20 లక్షల కోట్ల సంపాదనను రాష్ట్ర ఖజానాకు జమ చేస్తున్నారు. కానీ బీసీలకు ప్రభుత్వం బడ్జెట్లో రూ.9 వేల కోట్లు మాత్రమే విదిలిస్తోంది. బీ ఫారం ఇవ్వనివారికి, బీసీలకు మధ్య ఇకపై యుద్ధమే. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రద్దు చేస్తారా? మీ ప్రభుత్వాన్ని రద్దు చేయాలా? ముస్లింలకూ అన్యాయం జరుగుతోంది. 539 జడ్పీటీసీల్లో ఒక్కరే ముస్లిం ఉన్నారు' అని మల్లన్న పేర్కొన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. బీసీల్లో అనేక కులాలున్నా, మనది బీసీ కులం అన్నారు. అందరూ ఐకమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తీన్మార్ మల్లన్నను బీసీ మిలిటెంట్గా అభివర్ణించారు. రానున్న ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించకపోతే రాష్ట్రాన్ని రణరంగం చేయాలని పిలుపునిచ్చారు. సభలో డీఎంకే ఎంపీ విల్సన్, నగర మేయర్ గుండు సుధారాణి, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, పలువురు బీసీ సంఘ నేతలు పాల్గొన్నారు.

# కేంద్రానిది సవతి తల్లి ప్రేమ

- మొదటి పేజి తరువాయి

అధ్యక్షుడు బి.మహేశ్‌కుమార్‌గౌడ్ స్పష్టంచేశారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని నిరసిస్తూ... ఆదివారం సాయంత్రం హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌లోని అంబేద్కర్ విగ్రహం కూడలిలో పీసీసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ... "బిహార్, దిల్లీ ఎన్నికల్లో గెలవడానికి మాత్రమే రూపకల్పన చేసిన బడ్జెట్ ఇది. కేంద్ర ప్రభుత్వాన్ని ఎండగట్టాల్సిన సమయం ఆసన్నమైంది. సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు పలుమార్లు దిల్లీ వెళ్లి... విన్నవించినా కనికరించని ప్రధాని మోదీ తీరుని వ్యతిరేకిస్తున్నాం. ప్రతీ చిన్న విషయంలో పెద్దగా మాట్లాడే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులు ఈ విషయంలో ఎందుకు పెదవి విప్పడం లేదు? భాజపాతో లోపాయికారీ ఒప్పందాలుంటే పక్కనపెట్టండి. మాతో కలిసి రండి. దేశ రాజధానిపై దండయాత్రకు పోదాం. రాష్ట్రానికి రావాల్సిన పన్నుల వాటా, అభివృద్ధి పనుల సాధనకు ఒంటరిగా పోరాడుతున్న సీఎంతో కలిసి నడుద్దాం. రాష్ట్రం నుంచి కిషన్‌రెడ్డి, సంజయ్‌లు కేంద్ర మంత్రులుగా ఉన్నా... మనకు వచ్చింది గుండు సున్నా. తెలంగాణకు జరిగిన అన్యాయంపై ప్రధానిని ఎందుకు నిలదీయడం లేదు? అలాంటి మీకు మంత్రి పదవులెందుకు? రాజీనామాలు చేయండి" అని స్పష్టంచేశారు.

## భువనేశ్వరి, బాలయ్య మధ్య నలిగిపోతున్నాను...
# చంద్రబాబు చమత్కారం

- మొదటి పేజి తరువాయి

నందమూరి బాలకృష్ణకు కేంద్ర ప్రభుత్వం ఇటీవలే పద్మభూషణ్ ప్రకటించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో, తన అన్నయ్య బాలకృష్ణ గౌరవార్థం సొంత ఫాంహౌస్ లో నారా భువనేశ్వరి గ్రాండ్ గా పార్టీ ఏర్పాటు చేశారు. ఈ కుటుంబ వేడుకకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇంకా, ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరి, నారా, నందమూరి కుటుంబ సభ్యులు హాజరైన ఈ ఫ్యామిలీ పార్టీ ఆద్యంతం ఉల్లాసంగా సాగింది. ముఖ్యంగా, చంద్రబాబు తన చమత్కారాలతో అందరినీ నవ్వించారు. నారా భువనేశ్వరి కూడా చంద్రబాబుతో కొన్ని సరదా వ్యాఖ్యలు చేయడం ఈ కార్యక్రమంలో నవ్వులు పూయించింది. నారా భువనేశ్వరి తన భర్త చంద్రబాబుకు వేదికపై మైక్ అందిస్తూ... ఏమండీ ఒకసారి ఇలా రండి... బాలా గురించి కొన్ని మాటలు మాట్లాడండి... అయితే ఐదు నిమిషాల్లో స్పీచ్ అయిపోవాలి... ఇదేమీ రాజకీయ ప్రసంగం కాదు... గంటలు గంటలు మాట్లాడొద్దు అని అన్నారు. తన అర్ధాంగి మాటలకు నవ్వుతూనే మైక్ అందుకున్న చంద్రబాబు... అన్నాచెల్లెళ్లను ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ఇది నిజంగా అద్భుతమైన సాయంత్రం. ఒకవైపున బాలయ్య... మరోవైపు అంతే పవర్ ఫుల్ అయిన భువ (భువనేశ్వరి)... ఇద్దరి మధ్యన నేను నలిగిపోతున్నా... వీళ్లిద్దరి మధ్యన ఉంటే చాలా ప్రమాదం! ఈ ఫ్యామిలీ పార్టీ గురించి కూడా నాకేమీ తెలియదు.... 'నేనేం చేస్తానో మీకు ఎవరికీ చెప్పను... నా అన్నయ్యకి నేను చేయబోయే కార్యక్రమం నా అభిమానంతో చేస్తున్నాను... ఇందులో మీకెవరికీ ప్రమేయం లేదు... ఇది నా అభిమతం' అని చెప్పి భువనేశ్వరి ఈ కార్యక్రమం ఏర్పాటు చేసింది" అని చంద్రబాబు వివరించారు. ఇక, తన బావమరిది బాలకృష్ణను చంద్రబాబు ఈ సందర్భంగా పొగడ్తల్లో ముంచెత్తారు. "నిన్నటిదాకా అల్లరి బాలయ్య... ఇప్పుడు పద్మభూషణుడు... ఎన్టీఆర్ ను గుర్తుపెట్టుకునేలా బాలయ్య నడుచుకుంటున్నారు... అందుకు నేను గర్విస్తున్నాను. బాలయ్య అన్ స్టాపబుల్ కెరీర్ లో ఇదొక మైలురాయి. ఆయనకు పద్మభూషణ్ రావడం మా కుటుంబానికి గర్వకారణం. మా కుటుంబంలో ఇంతపెద్ద అవార్డు రావడం ఇదే ప్రథమం. మా కుటుంబం అంతా ఎంతో ఆనందిస్తోంది.

## పామాయిల్ చెట్టు మీద నుంచి జారీ పడి చనిపోయిన కూలి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి.

- తుడుం దెబ్బ నాయకులు తంబళ్ల రవి.
- గెలలు కోసే కూలీలకు చట్ట బద్రత కల్పించాలి.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 02,**దమ్మపేట మండలం జమేదార్ బంజర్ గ్రామంలో పామాయిల్ తోటలో కూలి పనికి వెళ్లి చెట్టు మీద నుంచి జారిపడి చనిపోయిన మోడీయం రాంబాబు మృత దేహానికి తంబళ్ల రవి నివాళులర్పించారు, వారు మాట్లాడుతూ నియోజకవర్గం వ్యాప్తంగా సుమారు పదివేల మందికి పైనే పామాయిల్ గెలలు కూలీలు ఉన్నారని, గెలలు కోసే కూలీలు చాలా మంది చెట్లు మీద నుంచి పడి చనిపోవడం మరియు తీవ్ర గాయాలు (కాళ్లు, చేతులు విరిగి)ఆర్థిక ఊబిలో కురక పోతు ఉన్నారని, అశ్వరావుపేట నియోజకవర్గంలో రెండు పామాయిల్ ఫ్యాక్టరీలు ఉన్న కూడా గెలలు కోసే కూలిలకు ప్రభుత్వం తరపు నుంచి ఏలాంటి సౌకర్యాలు కల్పించకపోవడం...? ప్రభుత్వం తరపు నుంచి కార్మికులకు ఎలాంటి గుర్తింపు లేకపోవడం చాలా బాధాకరమని, ఆదివారం మరణించిన మోడీయం రాంబాబు కి ఇద్దరు పిల్లలు ఇటీవలె తల్లి మరణించి నది వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తుడుం దెబ్బ నాయకులు తంబల్ల రవి డిమాండ్ చేశారు.

## అలుగుబెల్లి నర్సిరెడ్డి ని గెలిపించుకుందాం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 02,**ఈనెల 27 న జరగబోవు శాసనమండలి ఎన్నికలలో టి పి టి ఎఫ్ బలపరుస్తున్న టి ఎస్ యు టి ఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి ని ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులుగా మరొక మారు గెలిపించు కుందామని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టి పి టి ఎఫ్) పూర్వ రాష్ట్ర కార్యదర్శి, ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యులు మునిగడప రామాచారి, తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) జిల్లా అధ్యక్షులు బెండ బోయిన మురళీకృష్ణ ఉపాధ్యాయులను కోరారు. స్థానిక టీఎస్ యుటిఎఫ్ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ.... విద్యా రంగ, ఉపాధ్యాయుల, అధ్యాపకుల సమస్యల పట్ల, వాటి పరిష్కారం పట్ల స్పష్టమైన అవగాహన , సుదీర్ఘ పోరాట చరిత్ర కలిగిన ఫెడరేషన్ సంఘాల అభ్యర్థిని ఆదరించి ఉపాధ్యాయులు తమ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటును అలుగుబెల్లి నర్సిరెడ్డికి వేసి మెజారిటీతో గెలిపించాలని కోరారు. అలుగుబెల్లి నర్సిరెడ్డి 2019 నుండి శాసనమండలి లో ఉపాధ్యాయ, అధ్యాపకుల గొంతుకగా నిరంతరం పనిచేశారని, శాసన మండలి జరిగిన అన్ని రోజులు సభకు హాజరు కావడంతో పాటు వాయిదా తీర్మానాలు, ప్రశ్నోత్తరాలు, పిటిషన్లు, ప్రత్యేక ప్రస్తావనల ద్వారా అనేక సమస్యలను ప్రభుత్వానికి నివేదించి పరిష్కారం కోసం పట్టుదలతో కృషి చేశారని, శాస్త్రీయ దృక్పథం, నిజాయితీ, నిబద్ధత, అవగాహన కలిగి విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం శ్రమించారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోడే విజయ్ కుమార్, ఏ.వెంకటేశ్వర్లు, ఎం.సత్యనారాయణ, ఎస్.ఎన్.వి.ఆర్.రాజా శ్రీనివాస్, కే.శ్రీనివాస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇల్లందు ప్రజా ప్రశ్నించే గొంతుక ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక





**సికె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు మండల ప్రతినిధి ( పబ్బు సురేష్ ) :- ఫిబ్రవరి 2:** ఇల్లందులో ఆదివారం రోజున జరిగిన ప్రజా ప్రశ్నించే గొంతుక ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నికలు ప్రెస్ క్లబ్ లో జరిగినవి . ఈ ఎన్నికలలో అధ్యక్షుడిగా రవీందర్ యాదవ్ (సాక్షి శ్రీ దినపత్రిక స్టేట్ డైరెక్టర్). ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస చారి, ఉపాధ్యక్షులుగా కడారి నటరాజ్, ఎస్ శశికుమార్, కార్యదర్శిగా జహారాభి, సహాయ కార్యదర్శులుగా రాజశేఖర్, మనోజ్, ప్రచార కార్యదర్శిగా షేక్ సలీం, కోశాధికారిగా కాపు సురేష్ బాబు, ప్రెస్ క్లబ్ ఇన్చార్జిగా పబ్బు శివ లను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా బయ్యారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సుమన్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ ఇంద్రారెడ్డి మరియు జర్నలిస్ట్ కపిల్ పాల్గొన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

## ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో ఉత్తమ అధికారి డీజీఎం పర్సనల్ రమేష్ కి ఘన సన్మానం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 02,**జనవరి యిరవై ఆరు గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మణుగూరు ఏరియా ఉత్తమ అధికారిగా ఎంపికై కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం ఐ ఆర్ ఎస్ చేతుల మీదుగా సన్మానించబడ్డ మణుగూరు ఏరియా అధికార ప్రతినిధి డీజీఎం పర్సనల్ సలగల రమేష్ ని ఆదివారం మణుగూరు ఏరియా ప్రాతినిధ్య సంఘం సింగరేణి కాల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి)ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం శాలువా మిఠాయిల తో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి మణుగూరు ఏరియా ఉపాధ్యక్షులు వత్సవాయి కృష్ణంరాజు మాట్లాడుతూ మాట కఠినమైన మనసు సున్నితమని మణుగూరు ఏరియా కార్మికుల సంక్షేమానికి సంబంధించి కార్మికుల మరియు కార్మిక సంఘాల విజ్ఞప్తులను యాజమాన్యం దృష్టికి తీసుకుని వెళ్లి అవి పరిష్కరించే దిశగా ప్రయత్నించే వ్యక్తులలో రమేష్ ముందు వరుసలో ఉంటారని రమేష్ గారి సేవలను నిజాయితీ నిబద్ధతలను వారు కొనియాడారు. ఉద్యోగపరం లో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షిస్తూ ఉత్తమ అధికారిగా ఎంపికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఏరియా ప్రధాన కార్యదర్శి సిల్వేరు గట్టయ్య మాట్లాడుతూ ఉత్తమ అధికారిక ఎంపికైన స్ఫూర్తితో సింగరేణి యాజమాన్యం నుండి ఏరియా కార్మిక వర్గానికి మరిన్ని సంక్షేమ ఫలాలు అదే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి ఏరియా ఉపాధ్యక్షులు వి కృష్ణంరాజు, బ్రాంచ్ కార్యదర్శి కార్యదర్శి సిల్వేరు గట్టయ్య యాదవ్, షేక్ అబ్దుల్ రవూఫ్, ఎండి షాబుద్దీన్, భానోత్ కృష్ణ, బుర్రావెంకటేశ్వర్లు, మల్లికార్జున్, రామారావు, సిహెచ్ అశోక్, అజిత్, తిరుపతి, చిలుముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అండర్ 19 వరల్డ్ కప్ తో ప్రపంచపటం లో భద్రాచలం.







- చరిత్ర సృష్టించిన తెలంగాణ అమ్మాయి!

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 02,**ఐసీసీ అండర్-19 మహిళల టీ-20 ప్రపంచకప్ లో తెలంగాణ తేజం గొంగడి త్రిష చరిత్ర సృష్టించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం కి చెందిన త్రిష ఈ టోర్నీలో టాప్ స్కోరర్ అండర్-19 మహిళల టీ-20 ప్రపంచ కప్ ప్రస్తుత సీజన్లో ఉమెన్స్ ఆఫ్ ద సిరీస్ అండ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ 19 ఏళ్ల త్రిష తెలంగాణ రాష్ట్రంలోని భద్రాచలంలో పుట్టింది. రైట్ హ్యాండ్ బ్యాటింగ్తో పాటు రైట్ ఆర్మ్ లెగ్ బ్రేక్ బౌలింగ్ కూడా వేసే త్రిష దేశవాలీ క్రికెట్లో హైదరాబాద్ ప్రాతినిథ్యం వహించింది. ఇప్పుడు మలేషియా వేదికగా జరుగుతోన్న ఐసీసీ అండర్ 19 మహిళల టీ-20 ప్రపంచకప్ లో భారీగా పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ గా నిలిచింది.

## భద్రాచలంలో ప్రెస్ క్లబ్ ల సంయుక్త సమావేశం.

- జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి జరగాలి.
- పట్టణ ప్రెస్ క్లబ్ ల అధ్యక్ష, కార్యదర్శులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ), ఫిబ్రవరి 02,** భద్రాచలం పట్టణ ప్రెస్ క్లబ్ ల అధ్యక్ష, కార్యదర్శుల సంయుక్త సమావేశం సీనియర్ పాత్రికేయులు తోటమల్ల బాలయోగి అధ్యక్షతన భద్రాచలం పట్టణం లోని అన్నమయ్య హెూటల్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది.

ఈ సమావేశంలో భద్రాచలం పట్టణంలో ఉన్న 11 ప్రెస్ క్లబ్ ల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు. జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూము, ఇందిరమ్మ ఇళ్ల పథకం, జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజు లో రాయితీ, జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు ప్రైవేట్ ఆసుపత్రిలో ఫీజుల్లో రాయితీ, ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి స్థల సేకరణ తదితర అంశాల పై సమావేశానికి హాజరైన పాత్రికేయులందరూ స్పందించారు.

అందరూ ఏకతాటిపై నిలిస్తే జర్నలిస్టుల సంక్షేమం సాధ్యమవుతుందని ముక్తకంఠంతో పేర్కొన్నారు. ఈ అంశాలపై మళ్లీ వచ్చే ఆదివారం సమావేశం అవుదామని నిర్ణయించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ పాత్రికేయులు బీవీ రమణారెడ్డి, మొబగాపు ఆనంద్ కుమార్, అనిల్ రెడ్డి, కుప్పాల నాగరాజు, సోముల మురళి, సోమరౌతు శ్రీనివాసరావు, పోకల శ్రీనివాస్, రెడిన్ రమేష్,పిల్లి రాజ్, ఈశ్వర్, పూనెం ప్రదీప్ కుమార్, తామరపల్లి ఆనంద్, కృష్ణ ప్రసాద్, అన్వేష్ రెడ్డి, రవి, , నాయుడు, రామారావు, వర్ధన్, ఎం.రామాచారి, గుమ్ములూరి శ్రీనివాసరావు, రేపాక రామారావు, రావడి రంజిత్ ఆనంద్, పులిపాటి రవీందర్, గుమ్మడపు దుర్గా ప్రసాద్, గూడూరు అనీల్,సాయి కౌశిక్ , రహీం తదితరులు పాల్గొన్నారు

## ‘ త్రిష’ ప్రతిభతో భారత్ కు వరల్డ్ కప్ ...!!



**తోటమల్ల బాలయోగి , వాతాడి దుర్గా అశోక్ ( నెహ్రూ కప్ వ్యవస్థాపకులు)**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఫిబ్రవరి 02,**

భద్రాచలం అమ్మాయి గొంగడి త్రిష అద్వితీయమైన ప్రతిభతో ఐసీసీ అండర్ -19 వరల్డ్ కప్ భారత్ వశం అయిందని నెహ్రూకప్ జాతీయ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి, వాతాడి దుర్గ అశోక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తన ఆల్ రౌండ్ ప్రతిభతో వరల్డ్ కప్ లో తనదైన శైలిలో బ్యాటింగ్, బౌలింగ్ రంగాల్లో రాణించి ఒంటి చేత్తో త్రిష ఇండియాను గెలిపించిందని వ్యాఖ్యానించారు. మ్యాన్ ఆఫ్ ద సిరీస్, మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డుని ఈ టోర్నమెంట్ లో త్రిష సాధించిందని, మొత్తంగా 300 పైగా పరుగులు, 7 వికెట్లు తీయటం గొప్పదైన విషయం అన్నారు. ప్రపంచ పటంలోనే భద్రాచలం ఖ్యాతి ఇనుమడింప చేసే విధంగా త్రిష క్రికెట్లో రాణించటం సంతోషంగా ఉందన్నారు.

గత 30 ఏళ్లుగా భద్రాచలం ఏజెన్సీలో నెహ్రూ కప్ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నామని, ఈ టోర్నమెంట్ త్రిష లాంటి యువతి, యువకులకు ప్రేరణగా నిలవటం, తద్వారా వారు క్రికెట్లో రాణించటం ఎంతో ఆనందాన్నిస్తోందన్నారు. త్రిష లాంటి క్రికెటర్ ను ఆదర్శంగా తీసుకొని యువతి, యువకులు క్రికెట్లో రాణించి ముందుకు సాగాలని తోటమల్ల బాలయోగి, వాతాడి దుర్గా అశోక్ ఆకాంక్షించారు.

క్రికెట్లో విశేషంగా రాణిస్తున్న భద్రాచలం అమ్మాయి గొంగటి త్రిషకు తండ్రి జిమ్ రాంరెడ్డి, వారి సతీమణి చేసిన సేవలు ప్రశంసనీయమని ఈ సందర్భంగా వారిని అభినందించారు. గొంగడి త్రిష రానున్న రోజుల్లో భారత జట్టు కెప్టెన్ గా ఎదగాలని అందుకు కావలసిన శక్తి యుక్తులు భద్రాద్రి రాముడు ప్రసాదించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## నల్గొండ జిల్లాలో సంచలనం. నకిలీ విలేకరుల గుట్టు రట్టు

జిల్లాలోని మిర్యాలగూడలో ఫేక్ రిపోర్టర్ల గుట్టు రట్టయింది.అక్రమ వసూళ్లకు,బ్లాక్ మెయిల్ కు పాల్పడుతున్న నకిలీ రిపోర్టర్ల ఆగడాలను పోలీసులు బట్టబయలు చేశారు.ఎలాంటి ఆధారాలు లేకుండా ప్రభుత్వం, పోలీసులు,ప్రజాప్రతినిధులపై అడ్డగోలుగా రాతలు రాస్తూ బ్లాక్ మెయిల్ చేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు ఆ ఫేక్ రిపోర్టర్లు.అయితే బాధితులు జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ కు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది.బ్లాక్ మెయిల్ చేసిన వీడియోస్, ఆడియోస్ తో వారు ఎస్పీకి మొరపెట్టుకున్నారు.లక్షల్లో ముట్ట చెబితే వార్తలు ఆపేస్తామంటూ.. లేదంటే వార్తలు రాస్తామంటూ పరోక్షంగా హెచ్చరిస్తున్న ఆడియో వైరల్ గా మారింది.సీఐని టార్గెట్ చేసిన నకిలీ రిపోర్టర్ల ముఠా ఐదు లక్షలు డిమాండ్ చేసినట్లు సమాచారం.కాగా ఇప్పటికే ఫేక్ రిపోర్టర్లకు 1.10 లక్షల రూపాయలు ఇచ్చుకున్నాడు మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని ఓ సిఐ.ఇంకా డబ్బులు కావాలంటే వేధించడంతో కుటుంబ సభ్యులతో కలిసి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశాడు.కాగా మిర్యాలగూడ రూరల్ పోలీసులు ఈ కేసులో లోతుగా విచారణ జరిపి బ్లాక్ మెయిల్ కు పాల్పడుతున్న రిపోర్టర్ల పై కేసు నమోదు చేసినట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఒకరిని అరెస్టు చేసినట్లు తెలుస్తోంది.మిగతా ముఠా కోసం పోలీసులు గాలిస్తున్నట్లు తెలుస్తోంది.బ్లాక్ మెయిల్ చేసిన వారిపై పీడియాక్ట్ నమోదు చేసే అవకాశం ఉందని పోలీసులు పేర్కొంటున్నారు.

## ప్రపంచ కప్ లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన గొండిగ త్రిష కు అభినందనలు.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 02,**మలేషియాలో జరిగిన అండర్ 19 మహిళల ప్రపంచ కప్ ఫైనల్ లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , భద్రాచలం వాసి గొండిగ త్రిషకు జిల్లా ప్రజలందరి తరపున జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అభినందనలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పేరును ప్రపంచ వేదికలో నిలబెట్టి, ఆదివారం చివరి మ్యాచ్లో అద్భుతంగా రాణించి బౌలింగ్ మరియు బ్యాటింగ్ లో ఉత్తమ ప్రదర్శన ద్వారా ఇండియా టీం అండర్ 19 ప్రపంచ కప్ సాధించడానికి ముఖ్య కారణమై, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ గా నిలిచి నందుకు గుండిగ త్రిషకు జిల్లా ప్రజలందరి తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు. జిల్లా ప్రజలందరి తరపున త్వరలోనే ఆమెను ఘనంగా సత్కరించినున్నట్లు కలెక్టర్ తెలిపారు.ల

# ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసిన కుంభం కీర్తి రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు.



**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కేసిరెడ్డి నీరజ వెంకటేశ్వర్ రెడ్డి.**

**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 2.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని కుంభం ఫౌండేషన్ చైర్మన్ కుంభం కీర్తి రెడ్డి ఆధ్వర్యంలో,శంకరా కంటి వైద్య శిబిరం సమక్షంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని శంకుస్థాపన చేసినారు.

జిల్లా మహిళా విభాగం కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కే సి రెడ్డి నీరజా వెంకటేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.

కుంభం పౌండేషన్ చైర్మన్ కుంభ%శీ% కీర్తి రెడ్డి చిన్న వయసులో మంచి ఆలోచనతో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసినారని.

ప్రతి వ్యక్తి జీవితంలో కంటిచూపు ముఖ్యమని కంటి చూపు వలన ఎవరు ఇబ్బందులు పడవద్దని ఇబ్బంది ఉన్నవారికి కంటి చూపు కల్పించాలని ఉద్దేశంతో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసి మండల పరిధిలోని అన్ని గ్రామాల లో అవేర్నెస్ కల్పించి దాదాపు 1000 మంది వరకు ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొనేటట్టు చేసినారని, ఇందులో 250 మంది వరకు ఆపరేషన్ కోసం హైదరాబాదులోని శంకరా కమిటీ వైద్య శిబిరంలో ఉచితంగా ఆపరేషన్ కోసం అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినందుకు కుంభం కీర్తి రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు మీడియా ద్వారా తెలిపినారు, ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇంకా చేయాలని కోరినారు.

## కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం.

**రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 02,**
కేంద్ర ప్రభుత్వం 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిందని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.

శనివారం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ కు కొత్వాల స్పందిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్రం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. సామాన్య ప్రజలకు నేరుగా లబ్ది చేకూరే ఎలాంటి పథకం లేదన్నారు. తెలంగాణాలో చేపట్టే పలు అభివృద్ధి పథకాలకు సాయం అందించాలనే రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనను కేంద్రం పెడచెవిన పెట్టిందన్నారు. ఏదేమైనా బడ్జెట్ లో చిల్లిగవ్వ ఇవ్వకుండా కేంద్రం తెలంగాణా ప్రజలను మోసం చేసిందన్నారు. రాష్ట్రం పట్ల, సామాన్యుల పట్ల కేంద్ర చూపిన వివక్షతో ప్రజలు ఆగ్రహంతో వున్నారని, కేంద్రానికి, బిజెపి కి తగిన బుద్ధి చెప్తారని కొత్వాల అన్నారు.

## అండర్ 19 క్రికెట్ వరల్డ్ కప్లో ఘన విజయం సాధించిన భారత జట్టుకు అభినందనలు....

- తెలిపిన భద్రాచలం వాసులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 02,** అండర్ 19 వరల్డ్ కప్ లో భారత జట్టు కనబరిచిన తీరు క్రికెట్ చరిత్రలో ఒక సువర్ణ అధ్యయమని మరియు క్రికెట్ జట్టులో గొంగడి రామిరెడ్డి - మాధవి ల కుమార్తె గొంగడి త్రిషా టోర్నీలో కనబరిచిన తీరు ప్రజలందరినీ కూడా అబ్బుర పరిచిందని చెప్పటంలో ఎటువంటి సందేహం లేదని భద్రాచల ప్రాంత ప్రజలందరూ కూడా ఎంతో సంతోషంతో స్వీట్స్ పంచి టపాసులు కాల్చి ఒక పెద్ద పండగ వాతావరణం లాగా భద్రాచలం మొత్తం కూడా కలకలలాడుతూ కనిపిస్తుందని ఈ కార్యక్రమంలో సీనియర్ నేషనల్ పవర్ లిఫ్టర్ మహంతి వెంకట కృష్ణాజి , విశ్వనాధ్ బిజెపి కేశవ్ అద్వకేట్ సత్యనారాయణ మూర్తి, బారెడ్డి నరేందర్ రెడ్డి, బారెడ్డి లక్ష్మారెడ్డి, బారెడ్డి సుధాకర్ రెడ్డి, కొత్త అఖిల్ రెడ్డి, సంద అఖిల్ రెడ్డి, మేడగం కిరణ్ రెడ్డి, భోగాల వీరారెడ్డి, భోగాల రఘువర్ధన్ రెడ్డి, మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ల

## పెద్దమ్మతల్లి ని అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 02,**శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకు నేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయడం తో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించినారు, మరియు అన్నప్రాశనలు, వాహన పూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడి బియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద ఎన్.రజనీ కుమారి ఆదేశాల వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి మేరకు సిబ్బంది పర్యవేక్షించినారు.

నేడు శ్రీ పంచమి సందర్భంగా సామూహిక సరస్వతి పూజలు సోమవారం రోజున శ్రీ పంచమి సందర్భంగా దేవాలయ ఆవరణలోని సరస్వతి దేవి ఆలయంలో ఉదయం 10.30 గం?లకు వైభవంగా అమ్మవారికి పంచామృతాభిషేకము మరియు సామూహిక సరస్వతి పూజలు నిర్వహించబడును. ఇట్టి పూజ కార్యక్రమమునకు 6 సంవత్సరముల లోపు చిన్నారులను వారి తల్లితండ్రులు వెంట తీసుకొనివచ్చి అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొనగలరు.

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 2.** వలిగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కుంభం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి ఫినిక్స్ ఫౌండేషన్ వారు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిభిరంలో 900మంది కంటి పరిక్షలు చేయించుకున్నారు వారిలో 243 మందిని కంటి ఆసుపత్రి కొరకు హైదరాబాద్ లోని శంకర కంటి ఆసుపత్రికి పంపడం జరిగింది ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ,కుంభం కీర్తీ రెడ్డి ,కుంభం శ్రీ రామ్ రెడ్డి వైద్యులు మరియు.

కార్యక్రమంలో మండల ప్రజలు జిల్లా నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు ఎన్ ఎస్ సి ఐ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ' త్రిష' ప్రతిభకు భద్రాద్రి జేజేలు....!



- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన భద్రాచలం ఎమ్మెల్యే.
- త్రిషను తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సహిస్తుంది. :-
- భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 02,**అండర్ -19 ఐసీసీ వరల్డ్ కప్ మహిళా క్రికెట్ టోర్నమెంట్ భారత జట్టు కైవసం చేసుకోవడంలో కీలక పాత్ర పోషించిన భద్రాచలం అమ్మాయి గొంగడి త్రిషను నెహ్రూ కప్ నిర్వాహకుల ఆధ్వర్యంలో ఆదివారం భద్రాచలం పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదాన సమీప ప్రాంగణంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు.

భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి త్రిషకు శుభాకాంక్షలు తెలిపారు. నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి అధ్యక్షతన, క్రికెట్ ప్రేమికులు ముర్ల రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అభినందన సమావేశంలో... ఎమ్మెల్యే మాట్లాడుతూ త్రిష చూపిన ప్రతిభను ఎంతగానో కొనియాడారు. త్రిషను తీర్చిదిద్దిన తండ్రి జిమ్ రామ్ రెడ్డిని, ఆయన సతీమణి ని, కుటుంబ సభ్యులను కోచ్ లను అభినందించారు.

1994 నుంచి నెహ్రూ కప్ ను నిర్వహిస్తూ...ఇటువంటి గొంగడి త్రిశలను ఉన్నత స్థానానికి తీసుకెళ్లిన నెహ్రూ కప్ నిర్వాహకుల సేవలను ప్రసంసించారు. గొంగడి త్రిష క్రికెట్ ప్రగతిలో నెహ్రూ కప్ బీజం వేయటం అభినందనీయమన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలా త్రిషను ప్రోత్సహిస్తామని... ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడతానని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి తమ ఆనందాన్ని పంచుకున్నారు

ఈ కార్యక్రమంలో నెహ్రు కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి, క్రికెట్ ప్రేమికులు ముర్ల రమేష్, పట్టణ ప్రముఖులు కంభంపాటి సురేష్ కుమార్, చల్లగుల్ల నాగేశ్వరరావు,గోల్ల భూపతిరావు, గాదే మాధవరెడ్డి, సాని కొమ్ము శంకర్ రెడ్డి, డాక్టర్ కృష్ణ ప్రసాద్, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటమల్ల సురేష్ బాబు, భీమవరపు వెంకట్ రెడ్డి,పూనెం కృష్ణ, రంగారెడ్డి, మారెడ్డి శివాజీ, మహిళా నాయకురాలు సరిత, పద్మప్రియ, నెహ్రూ కప్ ఉపాధ్యక్షులు గుమ్ములూరి శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి మడిపల్లి నాగార్జున, కమిటీ సభ్యులు పూనెం ప్రదీప్ కుమార్,బాల మురళి,గుమ్మడపు దుర్గాప్రసాద్, క్రికెట్ కోచ్ సుబ్రహ్మణ్యం, అశోక్, గుంటూ రాజేష్, సొంది రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు

## పాఠశాల పోషకుల మరియు పూర్వ విద్యార్థుల సమావేశం.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 02,**
పట్టణంలోని కూనవరం రోడ్డులో గల శ్రీ సరస్వతి శిశు మందిర్ నందు ఈరోజు పూర్వ విద్యార్థులు వారి తల్లి దండ్రులతో సమావేశం జరిగినది. ఈ సమావేశంలో 30 మంది పూర్వ విద్యార్థులు 40 మంది పోషకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ 2 టెక్ సాఫ్ట్వేర్ కంపెనీ అమెరికా మరియు హైదరాబాద్ చెందిన సీఈఓ వీర్లపాటి దయాకర్ పాల్గొన్నారు. వీరు పాఠశాలకు గత రెండు సంవత్సరాల నుండి విశేషంగా ఆర్థిక సహకారం అందిస్తూ మారుమూల గిరిజన ప్రాంతాలలో విద్యార్థులు పట్టణ మరియు నగర వాసులతో పోటీ పడే స్థాయికి ఎదగాలని కోరారు. 30 మంది విద్యార్థులను చదివించేందు కు పాఠశాలకు గత రెండు సంవత్సరాల నుండి 10 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తూ, పాఠశాలలో చదువుతున్న వందమంది విద్యార్థులకు అవసరమైన నాణ్యమైన బియ్యం అందిస్తూ విద్యార్థుల ఆరోగ్య అభివృద్ధికి తోడ్పడుతున్నారు. కంప్యూటర్ ల్యాబ్, గ్రంథాలయం, లేబరేటరీ, మినరల్ వాటర్ ప్లాంట్, సోలార్ విద్యుత్ మొదలైనవి ఏర్పాటు చేశారు. విద్యార్థుల తల్లి దండ్రులని ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలను సకాలంలో బడికి పంపాలని సంక్రాంతి సెలవులు మరియు దసరా సెలవులు అనంతరం బడికి వెంటనే పంపాలని మీ పిల్లల విద్యాభివృద్ధికి ఆటంకం కలవకుండా చూడాలని కోరారు. శ్రీ సరస్వతి విద్యావేత్త తెలంగాణ కార్యదర్శి పతకమూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యా సేవలో శ్రీ సరస్వతి శిశు మందిరాలు చేస్తున్న కృషిని వివరించారు. తెలంగాణ ప్రాంతం అకడమీక్ ఇంచార్జ్ నల్లాని చక్రవర్తుల కృష్ణమాచార్యులు, వరంగల్ ఖమ్మం విభాగ్ ఎకడమిక్ ఇంచార్జ్ చింతకింది కృష్ణమూర్తి, తదితర పెద్దలు పాల్గొన్నారు. పాటశాల ప్రధాన చార్యులు ఎన్ సి హెచ్ గీత మాట్లాడుతూ తమ పిల్లల అభివృద్ధికి తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యం నిర్వహించే సమావేశాలకు విధిగా హాజరై సలహాలు, సూచనలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన నాటికలు, నృత్య గీతాలు అందర్నీ అలరించాయి.ఈ కార్యక్రమంలో హితయికులు, సేవా భారతి భద్రాచలం లైన్స్ క్లబ్ అధ్యక్షులు రామలింగేశ్వర రావు, ఆవుల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## మండల కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం.

- కుంభం పౌండేషన్ చైర్మన్ కీర్తి రెడ్డి ఆధ్వర్యంలో.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 2.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ హై స్కూల్ లో కుంభం పౌండేషన్ చైర్మన్ కుంభం కీర్తి రెడ్డి ఆధ్వర్యంలో.

శంకర కంటి వైద్య శిబిరం సమక్షంలో, ఉచిత కంటి వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రారంభించినారు.

మీడియాతో మాట్లాడుతూ శంకరా కంటి వైద్య సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు, ఉచిత కంటి వైద్య సౌకర్యం కల్పించాలనే ఆలోచన చేసిన కుంభం పౌండేషన్ చైర్మన్ కీర్తి రెడ్డికి శుభాకాంక్షలు తెలిపినారు, ఈ అవకాశం అందరూ వినియోగించుకోవాలని కంటి ఆపరేషన్ చేసుకునే వారికి అన్ని విధాలుగా సౌకర్యాలు ఏర్పాటు చేసినామని, ఎవరు అధైర్య పడవదని మాట్లాడినారు,త్వరలో జిల్లాస్థాయిలో,లేదా మండల స్థాయిలో మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేస్తానని, మీడియా ద్వారా మాట్లాడినారు.

ఈ క్యాంపుకు వచ్చిన నాయకులకు అభినందనలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ భీమ్లా నాయక్ మత్స్యగిరి గుట్ట చైర్మన్ నరేష్ రెడ్డి పాశం సత్తిరెడ్డి కణుకల కిష్టయ్య కాసుల వెంకన్న తుమ్మల శ్రీనివాస్ పలుసం సతీష్ గౌడ్ కేసిరెడ్డి నీరజ వెంకటేశ్వర రెడ్డి, బద్దం సంజీవరెడ్డి రేసు బుచ్చిరెడ్డి జక్కా వెంకటరెడ్డి చెరుకు శివయ్య గౌడ్ ఐటిపాముల రవీందర్ ఉక్కుర్తి స్వామి గరిసె రవి పబ్బు ఉపేందర్ బత్తిని సత్యనారాయణ యుగేందర్ రెడ్డి వెంకట పాపిరెడ్డి కొండూరు భాస్కర్ మామిడి సత్తిరెడ్డి కొండూరు సాయి పులిపాలుపుల రాములు గౌడ్ రసూల్ బొడిగె నరసింహ బండి రవి కనకాచారి యూత్ కమిటీ సభ్యులు వైద్య సిబ్బంది పోలీస్ డిపార్ట్మెంట్ పాల్గొన్నారు, చికిత్స కోసం వచ్చిన వారి కోసం భోజన సౌకర్యం ఏర్పాటు చేసినారు.

# ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్



- లక్ష డప్పులు వేయి గొంతుకలు ప్రదర్శన, ర్యాలీ గోడపత్రిక ఆవిష్కరణ.

**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**కోట్లాది మంది ప్రజల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న నిర్వహించ తలపెట్టిన లక్షడప్పులు-వేలగొంతుకలు ప్రదర్శన, ర్యాలీకి యాదాద్రి భువనగిరి జిల్లా నుండి మాదిగ, మాదిగ ఉపకులాలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఎంఎస్పి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు.

ఆదివారం స్థానిక భువనగిరి జిల్లా కేంద్రం మహనీయ డా,, బీ ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న నిర్వహించనున్న లక్ష డప్పులు వేల గొంతుకలు ప్రదర్శన, వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎంఎస్పి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,

ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ హాజరై మాట్లాడుతూ...

యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రతి నియోజకవర్గం, ప్రతి మండలం, ప్రతి గ్రామము నుండి పెద్ద యెత్తున మాదిగ జాతి ప్రతిబిడ్డ సంకకు డప్పు వేసుకొని హైదరాబాద్ నగరానికి తరలివచ్చి మండే

మాదిగల గుండె చప్పుడే ఫిబ్రవరి 07 హైదరాబాద్లో "వేల గొంతులు – లక్ష డప్పుల" సంస్కృతిక మహా ప్రదర్శన, ఎస్సి వర్గీకరణ అమలు కోసం ప్రతి వ్యక్తి డప్పుతో వచ్చి రాజధాని గడ్డ మీద రణభేరిని మోగించాలని పిలుపునిచ్చారు. ఎస్సి వర్గీకరణ ద్వారానే మాదిగ, మాదిగ ఉప కులాలకు భవిష్యత్తు, ఇప్పటికే నష్టపోయాం..ఇంకా ఆలస్యం చెసుడు మానీ సుప్రీం తీర్పుకు అనుగుణంగా, అసెంబ్లీలో ఇచ్చిన మాటకు కట్టుబడి తక్షణమే ఎస్సి వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేసారు. కొంత మంది స్వార్థపరులైన మాలల ఒత్తిడికి తలొగ్గే రేవంత్ ప్రభుత్వం మాదిగ, మాదిగ ఉప కులాలకు అన్యాయం చేస్తుంది, కమిటీలు, కమిషన్ల పేరుతో కాలయాపన చేస్తుందని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఫిబ్రవరి 7లోపు ఎస్సి వర్గీకరణ అమలు చేస్తే విజయోత్సవం లేకపోతే చావు డప్పు మోగిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమలో యంయస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పియస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ,యం యస్ పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, ఎమ్మార్పియస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ,

యం యస్ పీ జిల్లా అధికార ప్రతినిధి సందేల శ్రీనివాస్ మాదిగ, దళిత ఐక్య వేదిక చైర్మన్ భట్టు రాంచంద్రయ్య మాదిగ, మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర నాయకులు బండారు రవివర్ధన్ మాదిగ, జిల్లా కళానేతల సంఘం అధ్యక్షులు మీసాల గణేష్ మాదిగ, ఆలేరు నియోజకవర్గం అధ్యక్షులు జెర్రిపోతుల కర్ణాకర్ మాదిగ, జిల్లా ఉద్యోగుల సంఘం నాయకులు బొడ్డు కృష్ణయ్య మాదిగ,

బర్రె సుదర్శన్ మాదిగ, పర్రె వెంకటేష్ మాదిగ,గోపాల్ దాస్ యాదగిరి మాదిగ,దుబ్బ దానయ్య మాదిగ, గజ్జెల్లి వినోద్ మాదిగ, సంగి నవీన్ మాదిగ, ముద్దురి నర్సింగ్ రావు మాదిగ, పాముకుంట్ల బస్వయ్య మాదిగ, వంగూరి స్వామి మాదిగ, ఆకారపు లక్ష్మీనారాయణ మాదిగ,వంకరి శ్రీకాంత్ మాదిగ, కోళ్ల జహంగీర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మండల పార్టీ అధ్యక్ష పదవి పై రగడ

- రాష్ట్ర పార్టీ కార్యాలయానికి చేరిన కేశంపేట మండల బీజేపీ అధ్యక్ష పదవి లోలి
- మంత్రి చంద్ర శేఖర్ తివారిజీ ని కలిసిన కేశంపేట మండల బీజేపీ నాయకులు
- వివరాలు తెలుకొని విస్తూరు పోయిన సంఘటన మంత్రి..



**సి కే న్యూస్ షాద్ నగర్ :ఫిబ్రవరి 2:** కేశంపేట మండల అధక్ష పదవిలో అర్హత లేని వారికీ పైరవీలు చేసి పదవి ఇప్పించారని కుమ్మరి మహేష్ అసహనం వ్యక్తం చేశారు. కేశంపేట మండలం పార్టీ అధ్యక్ష పదవి ఎంపికపై రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర సంఘటనమంత్రి చంద్ర శేఖర్ తివారిజీని కలుసుకొని వివరించినట్టు పేర్కొంటున్నారు. బూత్ అధ్యక్షలు, క్రియాశీల సభ్యుల మద్దతు ఉన్న కూడా. కుమ్మరి సామజిక వర్గానికి అధ్యక్ష పదవి దక్కడాన్ని జీర్నిచ్చుకోలేకపోయిన కొందరు నాయకులు తనకు అన్యాయం చేయడం బాధాకరమని అన్నారు.అధ్యక్ష పదవిపై జరిగిన అభిప్రాయ సేకరణలో భాగంగా 59 సభ్యులు పాల్గొని దాదాపు 45 సభ్యులు మద్దతు పొందడం జరిగిందనీ అయినప్పటికీ షాద్ నగర్ నియోజకవర్గంలోని కొందరు లీడర్ల ఒత్తిడి వలన అధ్యక్ష పదవి తనకు రాకుండా అడ్డుకోవడం జరిగిందనీ సంఘటన మంత్రికి తెలియజేసినట్లు చెబుతున్నారు. గత కొనాళ్ళుగ ఎంతో శ్రమకోర్చి పార్టీ భలోపేతం చేయడానికి కృషి చేసి అందరి నాయకుల సమన్వయంతో పూర్తి స్థాయిలో బూత్ కమిటీలు వేయడంలో కుమ్మరి మహేష్ కృషి చేశారని, పార్టీ భాలోపేతం అవడం కొందరు నాయకులకు ఇష్టం లేక ఇలాంటి కార్యక్రమాలు చెప్పాడుతన్నారనీ వాపోయారు.

# హాలో మైరా...అదిగో పిచ్చుక



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**హాలో మైరా... ఏం చేస్తున్నావ్ రా.... నానిని పిలువు....అదిగో పిచ్చుక... రమ్మను... రమ్మను అంటూ... తన మనుమరాలతో సరదాగా కాలక్షేపం చేశారు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.... నిత్యం బిజీ బిజీ గా గడిపే ఆయన నిన్న అశ్వారావుపేట నియోజకవర్గ పర్యటన ముగించుకొని సత్తుపల్లి నుంచి వైరా పర్యటనకు వెళ్తూ మార్గ మధ్యలో తన స్వగ్రామమైన కల్లూరు మండలం నారాయణపురంలో కాసేపు ఆగారు... అక్కడే ఉన్న తన మనవరాలు మైరాను ఎత్తుకుని ముచ్చట్లు చెప్పారు... ఏం అయింది అమ్మ అబ్బు అయిందా .... ఊచ్ పోదామా అంటూ పాప తో ఆడుకున్నారు. అనంతరం స్థానిక నాయకులతో కాసేపు ముచ్చటించారు.

## జగత్ విజేత టీం ఇండియాకు మంత్రి పొంగులేటి అభినందనలు

**ఫైనల్లో త్రిష ప్రదర్శన ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గర్వకారణమని ప్రశంస**



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :** మహిళల అండర్-19 టీ ట్వంటీ వరల్డ్ కప్ పోటీల్లో సౌత్ ఆఫ్రికాతో జరిగిన ఫైనల్ మ్యాచ్ లో విజయం సాధించి జగత్ విజేతగా నిలిచిన మహిళల భారత జట్టుకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఫైనల్ మ్యాచ్ లోనూ అటు బ్యాటింగ్ .... ఇటు బౌలింగ్ లో రాణించి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన భద్రాచలం క్రీడాకారిణి గొంగడి త్రిషను తన తరుపున తెలంగాణ ప్రభుత్వం తరుపున ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గర్వకారణమని ప్రశంసించారు.

# లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఆందోళన లో ఆర్టీసి కార్మికులు పాల్గొనండి

- ఫిబ్రవరి 5న నిరసన బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకాండి
- కేంద్ర ప్రభుత్వ విద్యుత్ బస్సుల స్కీమ్ పై ఫిబ్రవరి 7న ఖమ్మంలో జరిగే బహిరంగ సదస్సును జయప్రదం చేయండి
- ఆర్టీసీ ఎస్ డబ్ల్యు ఎఫ్ ప్రధాన కార్యదర్శి వి ఎస్ రావు పిలుపు

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను మార్పు చేస్తూ కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లుగా ప్రవేశ పెట్టడానికి నిరసనగా కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఫిబ్రవరి 5వ తేదీన జరగనున్న దేశ వ్యాప్త ఆందోళనలో ఆర్టీసీ కార్మికులూ భాగస్వాములు కావాలని,ఆరోజు ఆర్టీసీ కార్మికులందరూ నిరసన బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(సిఐటియు అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.ఆదివారం సాయంత్రం ఖమ్మం లోని మంచికంటి సమావేశ మందిరంలో పగిళ్లపల్లి నరసింహారావు అధ్యక్షతన ఏర్పాటైన ఖమ్మం డిపో జనరల్ బాడీ సమావేశంలో వజ్రాల శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.తెలంగాణ ఆర్టీసీలో నెలకొన్న పరిస్థితులు,కార్మిక సమస్యలు,కార్మిక సంఘాల వైఖరులు వివరించారు.ఆర్టీసీ కార్మికుల ఆలోచనలను సభ్యుల నుండి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ 55 రోజుల ఆర్టీసీ సమ్మె ముగిసిన అనంతరం డిసెంబర్ 1 2019 న ఆనాటి ముఖ్యమంత్రి కార్మిక సంఘాలను అనుమతించమని ప్రకటించిన తర్వాత కూడా,కార్మికుల్ని కార్మిక సంఘాలను ఐక్యంగా నిలపడం కోసం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ స్వతంత్రంగా అనేక కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. సమస్యల ప్రాతిపదికన కలిసొచ్చే సంఘాలతో కలిసి పని చేయడమే ఎస్ డబ్ల్యు ఎఫ్ యొక్క ఐక్యతా విధానం అన్నారు.మహాలక్ష్మి పథకం అమలు తర్వాత వచ్చిన కార్మిక సమస్యలు,హయ్యర్ పెన్షన్ విషయంలో కార్మికులకు వచ్చిన సమస్యలు,అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యుత్ బస్సులో పథకంలో మార్పులు చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు స్వతంత్రంగాను,కలిసి వచ్చే సంఘాలతో కలిసి పనిచేస్తున్నామన్నారు. నిరంతరం సమస్యల ప్రాతిపదికన ఆర్టీసీ కార్మికుల్ని చైతన్య పరుస్తున్నామని తెలిపారు.పోరాడే కార్మికులకు నష్టం కలిగించే పని ఎట్టి పరిస్థితుల్లోనూ చేయమని విఎస్ రావు పేర్కొన్నారు.





రీజనల్ కార్యదర్శి పిట్టల సుధాకర్ ప్రసంగిస్తూ,రీజియన్ వ్యాప్త కార్మిక సమస్యల మీద రీజనల్ మేనేజర్ కు మెమొరాడం ఇవ్వడం జరిగిందని, సమస్యల పరిష్కారం పట్ల రీజినల్ మేజర్ సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.ఫిబ్రవరి 7వ తేదీన కేంద్ర ప్రభుత్వ విద్యుత్ బస్సుల పథకంలో మార్పులు చేయాలని కోరుతూ ఖమ్మంలో జరిగే బహిరంగ సదస్సులో అన్ని యూనియన్ల నాయకులు పాల్గొని తమ అభిప్రాయాలు తెలియజేయాలని ఆర్టీసీ కార్మికులందరూ సదస్సును జయప్రదం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం రీజియన్ కార్యనిర్వాహక అధ్యక్షులు గుండు మాధవరావు,రీజనల్ ప్రచార కార్యదర్శి తోకల బాబు,ఖమ్మం డిపో కార్యదర్శి గుగ్గిళ్ల రోశయ్య,కోశాధికారి డి.సరిత డిపో కమిటీ నాయకులు జి. వెంకటయ్య,మీసాల రవి,బుడిగెం శ్రీను,గౌస్ పాషా,వై.శ్రీను,వి.సురేష్, ఎండి.ఖమ్రుద్దీన్,బందెల వీరభద్రం సీనియర్ నాయకులు బుగ్గవీటి లింగమూర్తి,ఆకుతోట శ్రీనివాసరావు మందడపు కృష్ణ,ఆర్ఇవి కుమార్,సిహెచ్.వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో రౌడీ షీట్లు కౌన్సిలింగ్ ఇస్తున్న సిఐ జీడీ బాబు



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఫిబ్రవరి 02 :** ఈరోజు వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఉన్న రౌడీ షీట్లు ఉన్న అందరికీ కౌన్సిలింగ్ ను, జి. డి బాబు ఇన్స్పెక్టర్ నిర్వహించడం జరిగింది.ఎవరైనా సంఘ వ్యతిరేక చర్యలకు పాల్పడితే వారి పైన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా వారికి హెచ్చరించడం జరిగింది.

# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ కు కేంద్రం మొండి చేయ్యి కాంగ్రెస్ పార్టీ అధ్యర్యంలో ట్యాంకు బండ్ పై ధర్నా..

- పాల్గొన్న కేశంపేట తాజా మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాలాశ్రవణ్ రెడ్డి





**సి కే న్యూస్ షాద్ నగర్ :ఫిబ్రవరి 2:** కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్లో నిధుల కేటాయింపులు చేయకపోవడం పట్ల రాష్ట్ర కాంగ్రెస్ హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై ఆదివారం నిరసన కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మొహమ్మద్ ఇబ్రహీం, రఘు నాయక్, డంగు శ్రీనివాస్, తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, శివశంకర్ గౌడ్, అలీం సకిబ్, తాండ్ర శ్రావణ్ రెడ్డి,తదితరులు పాల్గొని ప్లకార్డు ప్రదర్శించి తెలంగాణకు కేంద్ర బడ్జెట్లో కేటాయింపులేవి అని నిరసన తెలిపారు.. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు నిధుల కేటాయింపులు అలసత్వం ప్రదర్శిస్తుందని విమర్శించారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నందున, రాష్ట్రానికి నిధుల కేటాయింపు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు. రాష్ట్రం నుంచి జిఎస్టి రూపంలో అధిక నిధులు తీసుకుంటున్న కేంద్ర ప్రభుత్వం. ప్రజల సంక్షేమం కోసం బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం శోచనీయమన్నారు. తెలంగాణ నుంచి ఎనిమిది మంది ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న బడ్జెట్లో ఎందుకు నిధులు కేటాయింపు చేయించలేకపోయారో తెలుపాలని డిమాండ్ చేశారు..

# కేంద్ర ప్రభుత్వం విద్యారంగంపై కక్షపూరితంగా వ్యవహరిస్తుంది

- అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్)
- రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్
- కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్లో విద్యారంగానికి మొండిచేయి





**సి కే న్యూస్ షాద్ నగర్ :ఫిబ్రవరి 2:** కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ విద్య రంగానికి తీరని అన్యాయం జరిగిందని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ అన్నారు. అలాగే వారు మాట్లాడుతూ" కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో దేశ విద్య రంగానికి మోడీ ప్రభుత్వం మొండి చేయి చూపింది అని అన్నారు. విద్యను మరింత కార్పొరేట్ ప్రైవేటీకరణకు దగ్గర చేస్తున్న విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టింది గతం కంటే విద్య రంగానికి బడ్జెట్లో నామమాత్రంగా 0.2% మాత్రమే పెరిగింది 1247.39 కోట్ల నుండి 12500 మాత్రమే విద్య రంగానికి నిధులు పెరిగాయి

ఈ నిధులు విద్యారంగా అభివృద్ధికి ఏ మాత్రం సరిపోవు ఇప్పటికే పాఠశాల విద్యకు దేశంలో నిధుల కొరత తీవ్రంగా ఉంది ఈ నేపథ్యంలో పాఠశాల విద్యకు 73008 కోట్ల నుండి 78572 కోట్లకు నిధులు కేటాయించారు. 500 కోట్లు మాత్రమే పెంచారు ఇలా బడ్జెట్లో పేద విద్యార్థులకు విద్యకు దూరం చేసే విధంగా ఈ బడ్జెట్ ఉందని వారు అన్నారు. ఉన్నత విద్య కోసం నామమాత్రంగానే 2025-2026 బడ్జెట్ కనిపిస్తుంది రూ" 50077.95 కోట్లకు కేవలం 5% మాత్రమే పెరుగుదల చూడవచ్చు. కాబట్టి విద్యరంగానికి నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారు కేంద్ర ప్రభుత్వం పై మండిపడ్డారు. గత పది సంవత్సరాల కాలంలో తెలంగాణకు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో చాలా అన్యాయం చేస్తుంది కేవలం తెలంగాణ పట్ల మొండి వైఖరి నిరసిస్తూ తెలంగాణకు కావలసిన వాటా కేటాయించకుండా అన్యాయం చేస్తా ఉన్నది అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు పూర్తి అయింది కానీ

విభజన హామీ చట్టంలో ఉన్నటువంటి విద్య రంగానికి కేటాయించాలని జిల్లాకు ఒక నవోదయ పాఠశాల త్రిబుల్ ఐటీ గిరిజన యూనివర్సిటీ లాంటి ఒక హామీలు ఆనాడు ఎన్నికల విభజన హామీలు చెప్పి నేటికీ పది సంవత్సరాల పూర్తి కావస్తా ఉన్నది ఇప్పటివరకు బడ్జెట్లో ప్రవేశపెట్టకుండా తెలంగాణకు కేటాయించకుండా అన్యాయం చేస్తా ఉన్నారు అని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్)రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై సానుకూలంగా మంత్రి పొంగులేటి

- జర్నలిస్టుల సాధకబాధకాలు తెలుసు
- జుజూబీ మాటలు నేను చెప్పను..
- ఖమ్మం రోల్ మోడల్‌గా ఉండేలా చూస్తా..
- ఎన్నికల కోడ్ ముగిశాక ప్రక్రియ ముందుకు
- కొందరు జర్నలిస్టులతో కమిటీ ఏర్పాటు



సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం: జర్నలిస్టుల చిరకాల వాంఛ అయిన ఇళ్ల స్థలాలపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సానుకూలంగా స్పందించారు. కోర్టు తీర్పు నేపథ్యంలో న్యాయపరంగా చిక్కులు లేకుండా... నిపుణుల సలహాతో ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పంపిణీ రోల్ మోడల్ గా ఉండేలా చేస్తామన్నారు. ఖమ్మంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆదివారం తనను కలిసి వినతిపత్రం ఇచ్చిన జర్నలిస్టులతో మంత్రి చర్చించారు. జుజూబి మాటలు చెప్పనని, ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉందని, కోడ్ పూర్తయ్యాక జిల్లా, రాష్ట్రస్థాయి అధికారులతో చర్చించి తప్పకుండా నిర్ణయం తీసుకుందామన్నారు. జర్నలిస్టుల్లో చాలామంది పేదలు ఉన్నారు... వాళ్ల సాధక బాధకాలు నాకు తెలుసు కాబట్టి, ముందుగానే డబ్బులు కట్టించి.. కాలయాపన చేస్తూ మభ్యపెట్టే తీరు నాది కాదని స్పష్టం చేశారు. ఆకలితో అలమటించి, రూపాయి రూపాయి పోగేసుకునే ఏ ఒక్క జర్నలిస్టు డబ్బులు వృధా కావద్దని.. ఆ దిశగానే నా ప్రయత్నం ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. ఎలా వీలైతే అలా... నిపుణుల సూచన మేరకు ముందుకెళ్దామన్నారు. ఏదో ఒక రకంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని స్పష్టం చేశారు. కొందరు కావాలనే తనపై దుష్ప్రచారం చేస్తున్నారని, అటువంటివాటిని పట్టించుకోను, కాని జర్నలిస్ట్ లకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్న చిత్తశుద్ధి తో వున్నానని స్పష్టం చేసారు కొంతమంది జర్నలిస్టు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసి ప్రతిపాదనలు సిద్ధం చేద్దాం అన్నారు. మంత్రిని కలిసిన వారిలో సీనియర్ జర్నలిస్టులు%ఎ%6 బ్యూరో సయ్యద్ ఖదీర్, నవ తెలంగాణ బ్యూరో కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, దిశ బ్యూరో సాగర్ దువ్వ, టీవీ 9 బ్యూరో నారాయణ, టీవీ 5 బ్యూరో నాగేశ్వర్ రావు, మహా టీవీ బ్యూరో రామకృష్ణ, జనం సాక్షి బ్యూరో కూరాకుల గోపి, ఇండియా టుడే బ్యూరో సంజీవరావు, మహా టీవీ బ్యూరో రామకృష్ణ, 6టీవీ బ్యూరో అయ్యప్ప, పీటీఐ నాగేశ్వర్ రావు, మహా టివి రామకృష్ణ, జనంసాక్షి స్టాఫర్ షేక్ సుభాన్, రాష్ట్రీయ సహారా మొహమ్మద్ ఇంతియాజ్, మున్సిఫ్ బ్యూరో రియాసతుల్లాహ్, అర్షిన్ , వీ5 కేవీ, నవతెలంగాణ రిపోర్టర్ గరిడేపల్లి వెంకటేశ్వర్లు, దిశ రిపోర్టర్ మూర్తి, జీ న్యూస్ రవి, జనంసాక్షి కనకరాజు, సేన నరేష్, ఉప్పలయ్య, లక్ష్మణ్, కెమెరామెన్లు యాకూబ్ పాష, షేక్ ఫయాజ్, అర్షద్, యూసుఫ్, జాకీర్, రంగా, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న భూత కాలం నాటిక



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం కల్చరల్ ఫిబ్రవరి 2, 2025:భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం నిర్వహణలో భాగంగా ఆదివారం రాత్రి ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో ప్రముఖ నాటక రచయిత మాడభూషి దివాకర్ బాబు రచన చేసిన ప్రముఖ రంగస్థలం నటులు దర్శకులు వెంకట్ గోవాడ దర్శకత్వం వహించిన భూతకాలం

నాటకం ప్రజలను ప్రేక్షకులను ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమం ప్రారంభానికి ముందు స్థానిక కళాకారులు సినీ అభ్యుదయ గీతాలు పద్యాలు ఆలపించారు ఈ కార్యక్రమానికి నెల నెలా... వెన్నెల నిర్వాహకులు అన్నా బత్తుల సుబ్రహ్మణ్య కుమార్ మోటమర్రి జగన్మోహన్రావు డాక్టర్ నాగబత్తిని రవి డాక్టర్ వేల్పుల విజేత నామ లక్ష్మీనారాయణ యాంకర్ రవీందర్ వేముల కొండలరావు జాబిశెట్టి పాపారావు పొన్నం వెంకటేశ్వరరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మీ అందరి చేతులో పింక్ డైరి ఉండాలి.. మాజీ మంత్రి పువ్వాడ..

బిఆర్ఎస్ పార్టీ క్యాలండర్,డైరీ ఆవిష్కరించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ..



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:డైరీ,క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ మన చేతులో ఎప్పుడు పింక్ డైరీ ఉండాలని ప్రజల్లో తిరగాలని మన డైరీ చూస్తే బయపడాలని ప్రజా సమస్యల కొరకు పోరాడాలని అన్నారు. రేవంత్ రెడ్డి పెట్టిన ప్రజా పాలన బాగుందా,పామ్ హౌస్ పాలన బాగుందా అని పెట్టిన పోల్ సర్వే వారికే ఎదురు దెబ్బ కొట్టిందని అన్నారు. సంవత్సర రోజులుగా పథకాలు అమలు చేయకుండా కేసీఆర్ ని తిట్టడమే పనిగా బూతు పురాణంతో కాలం వెల్లదీస్తుందని అన్నారు. రేవంత్ రెడ్డి కేసీఆర్ ని తిట్టని రోజు లేదు.తెలంగాణాను నెంబర్ వన్ రాష్ట్రంగా దేశంలో నిలబెట్టిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు. పరిపాలన ఏదైనా నిర్మాణాలు చేసి చూపెట్టాలి కానీ రేవంత్ పరిపాలన కూల్చివేతలతో కొనసాగుతుంది. జనవరి 26 నుండి రైతు భరోసా టకి టకి మని పడుతుంది అన్నాడు ఈ రోజు వరకు వేయలేదు.ఈ కాంగ్రెస్ పరిపాలనలో అన్ని రంగాల వారు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మహిళలను,రైతులను మోసంచేసి అధికారంలోకి వచ్చి రైతు రుణమాఫీ అమలు చేయకుండా చేతులెత్తిన ప్రభుత్వం అని మిర్చి పంటకు,పత్తి పంటకు మద్దతు ధర లేక రైతులు లబోదిబో అంటున్నారని అన్నారు.రైతు భరోసా కేసీఆర్ 10వేలు ఇస్తే మేము వస్తే 15వేలు ఇస్తామంటిరి కానీ ఎంచేసారు తరువాత 12 వేలు ఇస్తామని మాట మార్చి అవి కూడా ఇప్పటి వరకు ఇవ్వకాపాయే.. కేసీఆర్ బయకొచ్చి నేను కొడితే మామూలుగా ఉండదు అంటే నీకు చక్కగా నిలబడే సత్తువ లేదని కేసీఆర్ ని రేవంత్ రెడ్డి హేళన చేస్తున్నాడు.కేసీఆర్ బయటికి వచ్చి నిలబడితే మీకు ఆకాశమంతా కనపడతాడు. నేను మంత్రిగా ఉన్నప్పుడు ఖమ్మం ఎలా ఉంది ఇప్పుడు ఖమ్మం ఎలా ఉంది ప్రజలకు కనపడుతుంది. ఒక్క సంవత్సరంలోనే ప్రజా వ్యతిరేకత తెచ్చుకున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాడుతూ ప్రజా సమస్యలు తీర్చాలి. కార్యకర్తలకు ఎప్పుడు అండగా కేసీఆర్,కేటీఆర్,నేను ఉంటామని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు,మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ %=జీజ% కృష్ణ,టేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్రారెడ్డి,ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,జిల్లా మైనారిటీ అధ్యక్షుడు తాజుద్దీన్,మహిళ అధ్యక్షురాలు కొల్లు పద్మ,లీగల్ సెల్ కొత్త వెంకటేశ్వర్రావు,కార్పొరేటర్లు నాగండ్ల కోటి,పసుమర్తి రామ్మోహన్,బుడిగం శ్రీనివాస్,పల్లా రోసిలిన,దాదె అమృత,చిరుమామిళ్ల నాగేశ్వరరావు,మాజీ కౌన్సిలర్ కొప్పెర నరసింహారావు,దడాల రఘు,మండల నాయకులు,పిన్ని కోటేశ్వరరావు,కొంటెముక్కల వెంకటేశ్వర్లు,దొంతు సత్యనారాయణ,వెంకట అప్పారావు,మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ జనసమితి ఖమ్మం జిల్లా 3వ ప్లీనరి సభ విజయవంతం



టీజేఎస్ జిల్లా కన్వీనర్ మరోసారి వర్దబోయిన బాబు

సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం : స్థానిక అంబేద్కర్ భవనంలో ఆదివారం ఖమ్మం జిల్లా 3వ ప్లీనరి సభ తెలంగాణ జనసమితి జిల్లా కమిటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈ సభలో మరోసారి జిల్లా కన్వీనర్ గా బాబును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . ఈ సందర్భంగా కొన్ని తీర్మానాలు చేయడం జరిగినది . కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని అలాగే తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలాన్ని , పెన్షన్ ని , సంక్షేమబోర్డుని ఏర్పాటు చేయాలి అలాగే ఖమ్మంలో ఐఐటి కాలేజీ ఏర్పాటు చేయాలని , అర్హులు అందరికీ ఇందిరమ్మ ఇల్లులు , డబల్ బెడ్ రూమ్ లు , నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తదితర తీర్మానాలు చేయడం జరిగింది . అనంతరం పార్టీ నిర్మాణం కోసం వివిధ మండలాల్లో కమిటీలు వెయ్యాలని , ఈ కమిటీలను ఫిబ్రవరి 15 వరకు పూర్తి చేయాలని నిర్ణయించడం జరిగింది . కమిటీలను ఖమ్మం నగరానికి 60 డివిజన్లకు 60 కమిటీలను జంగిపల్లి రవి , బి నాగేశ్వరావు లు బాధ్యతగా వేయాలని సూచించారు . అలాగే వైరా నియోజకవర్గానికి ఎల్ నరసింహారావు , సత్తుపల్లి నియోజకవర్గానికి బి ప్రసాద్ , వి మోహన్ , మదర నియోజకవర్గానికి ఎస్.కె సర్దార్ రామాచారి , పాలేరు నియోజకవర్గానికి బి రాజేందర్ కమిటీ లేయాలని నిర్ణయించడం జరిగింది . ఈ సందర్భంగా జరిగిన ప్లీనరీలో తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు ప్రసంగించారు . ఇంకా ఈ కార్యక్రమంలో భాస్కర్ రావు , నాగేంద్రరావు , ఉద్యమకారులు గిద్దగిరి సత్యనారాయణ , వాసు , జగదీష్ , జోజి తదితరులు పాల్గొన్నారు .

## 6న పాలేరు నియోజకవర్గ యాదవుల విస్తృత స్థాయి సమావేశమును జయప్రదం

కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు



సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం రూరల్ : అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఈనెల 6 వ తారీఖున ఎస్ ఆర్ బ్రదర్స్ ఫంక్షన్ హాల్ , కూసుమంచిలో పాలేరు నియోజకవర్గం స్థాయి యాదవులు , గొర్రెల పెంపకం దారుల సమావేశం జరుగుతుందని , యాదవులు , గొర్రెల పెంపకం దారుల సమస్యలను పరిష్కారం కొరకు జరిగే ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్ , జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య , జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పిలుపునిచ్చారు . ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరిలో పాలేరు నియోజకవర్గ స్థాయి యాదవుల విస్తృత స్థాయి సమావేశము కొరకు కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది . అనంతరం అఖిల భారత యాదవ మహాసభ నాయకులు మాట్లాడుతూ

ఏ పార్టీ అయినా అధికారంలోకి రాకముందు యాదవులకు అనేక హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకుంటున్నారే తప్ప యాదవులకు ఎప్పుడు న్యాయం చేయలేదని , యాదవుల కులవృత్తి అయిన గొర్రెల పెంపకం ను అభివృద్ధి చేస్తామని హామీలు ఇచ్చి , చివరికి మోసం చేస్తున్నారని మనం వాటిని భరించటం మనకు అలవాటైందని ముఖ్యంగా యాదవులు ఐక్యంగా నిలబడి సమస్యలకు పోరాటం చేయకపోవడం కూడా ఇందుకు ప్రధాన కారణం అని పేర్కొన్నారు . రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లో యాదవులకు సముచిత ప్రాధాన్యత ఇవ్వాలని , కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా గొర్రెల పెంపకం దారులకు న్యాయం చేయాలని , చేయని పక్షంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి ఐక్యంగా సమస్యలపై యుద్ధాన్ని చేస్తామని పిలుపునిచ్చారు . ఈ సమావేశంలో జిల్లా , రాష్ట్ర జాతీయ స్థాయి నాయకులు పాల్గొంటున్నారని తెలిపారు . ఈ కార్యక్రమంలో మొరిమేకల నాగేశ్వరరావు , సోమనబోయిన లింగయ్య , మారుతీ ఎట్టయ్య , పొదిలా సతీష్ , గోనె వెంకటనారాయణ , గజ్జి సూర్య నారాయణ , మెండెం వెంకటేశు , గొల్లన వీరభద్రం , నాగన బోయిన నాగరాజు , మాలెపు కృష్ణయ్య , బుర్ర రాధాకృష్ణ , కాశయ్య , బొల్లినేని నాగేశ్వరరావు , బట్టు మధు , మాగంటి చందర్ రావు , మాగంటి కేశవరావు , అశోక్ తదితరులు పాల్గొన్నారు .

## ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాలుగవ మహాసభ విజయవంతం

ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ కాసిం , పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్

సికె న్యూస్ ప్రతినిధి, ఖమ్మం : చారిత్రక నేపథ్యం నుంచి ఆవిర్భవించిన తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా నాలుగవ మహాసభ మంచి కంటి భవనంలో దురుసోజు రమేష్ అధ్యక్షతన జరిగింది . ఈ మహాసభలో ప్రొఫెసర్ కాసిం , పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పాలకవర్గాలు తీసుకుంటున్న ప్రజావ్యతిరేక నిర్ణయాలను ప్రజలపై చేస్తున్న యుద్ధంగా అర్థం చేసుకోవాలి . అంతర్జాతీయంగా సామ్రాజ్యవాద దేశాల మెప్పుకోసం , బహుళజాతి కంపెనీల ప్రయోజనం కోసం మన పాలకవర్గాలు పాకులాడుతున్నాయి అని అన్నారు . దేశంలోని ఆదివాసీలు , దళితులు , బలహీన వర్గాల వారు , ముస్లిం మైనారిటీలు పాలకుల అభివృద్ధి నమూనాలో సమిధలవుతున్నారు . ప్రజల అభివృద్ధి నమూనాను పక్కన పెట్టి విధ్వంసకర్త అభివృద్ధిని కొనసాగిస్తున్నారు . ఎన్నికల సమయంలో వారిచ్చిన హామీలను వారే కాలరాస్తున్నారు . దేశ సౌభాగ్యం కోసం , రైతులు , రైతుకూలీలు , శ్రామికులు తమ రక్తాన్ని ధారపోస్తుంటే రాజకీయ నాయకులు , పెట్టుబడిదారులు ఈ దేశాన్ని దోచుకుంటున్నారు . ఈ దోపిడి విధ్వంసకర అభివృద్ధి నమూనాలో భాగమే హైద్రాబాద్లో 30 వేల ఎకరాలలో ఫోర్త్ సిటీ , రేస్ కోర్టులు , గోల్ఫ్ కోర్టులు , క్రికెట్ కోర్టులు , రాష్ట్రం చుట్టూ నేషనల్ హైవేలు , ఇండస్ట్రియల్ పార్కులు , ఫార్మా విలేజ్లు , ఇథనాల్ ఫ్యాక్టరీలు , కొత్తగూడెం , వరంగల్ , దామగుండం తదితర చోట్ల విమానాశ్రయాలు ప్రజా అభిప్రాయానికి భిన్నంగా ప్రస్తుత ప్రభుత్వం కూడా ఏర్పాటు చేయచూస్తున్నది . కావున ప్రజా ఉద్యమం చేయవలసిన అవసరం ఉంది అని అన్నారు . అధ్యక్షులు రామాటెంకి అశోక్ , ఉపాధ్యక్షులు , కుంజ రాగవులు , ప్రధాన కార్యదర్శి ఎట్టి ప్రశాంత్ , సహాయ కార్యదర్శి చావా రమేష్ , కోశాధికారి డి పుల్లారావు , కమిటీ సభ్యులు దూసోజు రమేష్ , ఎల్ ఎల్ పి వెంకట్ , కుంజా పావని , దశరథ్ , వెంకట్ , కే కృష్ణ , నాడి రామకృష్ణ , మేకల సతీష్ , వెంకన్న లను అలాగే ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీగా తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ రాచమోని నాగభూషణం , కో కన్వీనర్ మెంతైన సంజీవరావు ఉమ్మడి ఖమ్మం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొని ప్రకటించడం జరిగింది .




## జయ విలాసిని డెవలపర్స్ వారి క్యాలెండర్ మరియు నూతన వెంచర్ బ్రోచర్ ను ఆవిష్కరించిన:- బాలసాని



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం ఫిబ్రవరి 2 2025 ః %===% ఫంక్షన్ హాల్ లో శ్రీ జయ విలాసిని డెవలపర్స్ అండ్ కన్స్ట్రక్షన్స్ అధినేత కుంచపు రాంబాబు మరియు డైరెక్టర్ల ఆధ్వర్యంలో జరిగిన క్యాలెండర్ మరియు నూతన వెంచర్ బ్రోచర్ ను ముఖ్యఅతిథిగా పాల్గొని ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ,మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ బాలసాని ని మరియు దయాకర్ రెడ్డి ని ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాబిలి హోమ్స్ పార్ట్నర్ సైదులు, సీనియర్ డైరెక్టర్ కొండయ్య, అనంతరాములు ,విజయేందర్, సునీల్ కుమార్, అంబాల వెంకటేశ్వర్లు, రామారావు ,రెడ్డి, రవి ,సురేందర్, రాజు, కాజా, శ్రీకాంత్, ఉమా, శంకర్, కిట్టు, జిల్లా కాంగ్రెస్ నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు, ఊడుగు రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

# న్యాయవాద సమస్యలు పరిష్కరిస్తా

త్వరలో న్యాయవాద రక్షణ చట్టం

అతి త్వరలోనే నూతన లీగల్ సెల్ కమిటీ నియామకం

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ మాట్లాడుతూ న్యాయవాద సమస్యలే ప్రధాన ఎజెండాగా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కృషి చేస్తుందని , ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న న్యాయవాదుల చిరకాల ఆకాంక్ష న్యాయవాద రక్షణ చట్టం త్వరలో ఆమోదం పొందుతుందని, ప్రభుత్వం ద్వారా నియామకం కానున్న అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, వివిధ పోస్టులను స్థానిక మంత్రుల సహకారంతో త్వరలోనే భర్తీ చేస్తామని, న్యాయవాదులకు ప్రస్తుతం ఉన్న హెల్త్ ఇన్సూరెన్స్ రెండు లక్షల నుండి 5 లక్షల వరకు పెంచేందుకు కృషి చేస్తానని, ప్రస్తుతం తెలంగాణ బార్ కౌన్సిల్ ఇస్తున్న డెత్ బెన్ఫిట్ నాలుగు లక్షల నుండి 10 లక్షలకు పెంచేందుకు కృషి చేస్తామని, 41 సి ఆర్ పి సి సవరణలు తీసుకువచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని, అర్హులైన న్యాయవాదులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు కృషి చేస్తామని, యువ న్యాయవాదులకు ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామన్నారు.గత ఆరు నెలల క్రితమే ఖమ్మం జిల్లాలో ఉన్న కాంగ్రెస్ లీగల్ సెల్ కమిటీ రద్దయిందని, త్వరలోనే భారీ ఎత్తున న్యాయవాదులతో సమావేశం ఏర్పాటు చేసి కొత్త కమిటీని ప్రకటిస్తామన్నారు. న్యాయవాద సమస్యలే ప్రధాన ఎజెండాగా పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుందన్నారు. ఈ పాత్రికేయ సమావేశంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ కన్వీనర్ సింగం జనార్ధన్, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మలీదు నాగేశ్వరరావు, రావూరి నరసింహారావు , సీనియర్ న్యాయవాది బత్తుల బసవ పున్నయ్య, మాజీ బార్ అసోసియేషన్ సెక్రెటరీ మన్నెపల్లి బసవయ్య, బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ కండే వెంకటేశ్వర్లు, ట్రెజరర్

ఇజ్జగాని శ్రీనివాసరావు, లైబ్రరీ కార్యదర్శి గోపి , సీనియర్ న్యాయవాది గోవిందరావు,

ఆవుల అనురాధ, వెంకట్ నారాయణ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డోన్వాత్ వెంకీయ నాయక్, మోజెస్ క్రిస్టఫర్, పంబ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

## ఈ సారైనా సామాన్యుడికి పెద్ద పీట వేస్తారా

2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే కసరత్తు పూర్తయింది. హల్వా వండే కార్యక్రమం కూడా పూర్తి కావడంతో.. దేశవ్యాప్తంగా ఫిబ్రవరి ఒకటో తేదీన నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టబోయే బడ్జెట్ గురించే సర్వత్రా ఆసక్తి నెలకొంది.బడ్జెట్ విషయంలో చాలావరకు మనకు తెలియని పదాలే ఉంటాయి. అయితే ఇందులో బ్లాక్ బడ్జెట్ అనేది ప్రత్యేకంగా ఉంటుంది.. ఇది దేశ ఆర్థిక పరిస్థితిని తీవ్రంగా ప్రభావితం చేయగలదు.. 1971 లో భారత్– పాకిస్తాన్ మధ్య యుద్ధం జరిగినప్పుడు.. దేశ ఆర్థిక రంగం తీవ్రమైన ఒడిదుడుకులు ఎదుర్కొంది. ఆ సమయంలో దేశ ఖజానా తీవ్రంగా ప్రభావితమైంది. అదే సమయంలో కరువు, ఇతర ప్రకృతి వైపరీత్యాలు దేశాన్ని తీవ్రంగా ప్రభావితం చేశాయి. వ్యవసాయ ఉత్పత్తులు కూడా క్షీణించాయి. పంటల కొరత తీవ్రంగా ఉండడంతో ఆహార ధాన్యాలు ఉత్పత్తి దారుణంగా పడిపోయింది. ఫలితంగా దేశాన్ని కరువు, ఆకలి ఇబ్బంది పెట్టాయి. భారత ఆర్థిక వ్యవస్థపై ఇవి తీవ్రంగా ఒత్తిడి తీసుకొచ్చాయి. నాటి ఆర్థిక శాఖ మంత్రి యశ్వంతరావు బి. చవాన్ 1973–74 కాలంలో ఆర్థిక బడ్జెట్ ప్రవేశపెట్టారు. నాటి బడ్జెట్లో 550 కోట్ల ఆర్థిక లోటు గురించి ఆయన ప్రకటించారు. దీంతో దేశ ఆర్థిక పరిస్థితి మరింత అనిశ్చితంగా ఉందని నాడు అందరికీ అర్థమయిపోయింది. 550 కోట్ల లోటు బడ్జెట్ అంటే ఆ రోజుల్లో చాలా పెద్దదని ఇప్పటి ఆర్థిక నిపుణులు చెబుతుంటారు.నాడు బడ్జెట్ ప్రవేశ పెట్టుకుంటూ చవాన్ కీలక వ్యాఖ్యలు చేశారు..” కరువు, ప్రకృతి వైపరీత్యం, యుద్ధం వల్ల దేశ ఆర్థిక పరిస్థితి దిగజారింది. కరువు కారణంగా దేశంలో ఆహార ధాన్యాలు ఉత్పత్తి తగ్గిపోయింది. తద్వారా బడ్జెట్ లోటు పెరిగింది. కరువు, ద్రవ్యలోటు వల్ల దేశ ఆర్థిక విధానాలు ఎదుర్కొన్నాయి. ఈ బడ్జెట్లో అందువల్లే ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకుంది.. బొగ్గు గనులు, బీమా కంపెనీలు, ఇండియన్ కాపర్ కార్పొరేషన్ వంటి కీలక రంగాలను జాతీయీకరణ పరిధిలోకి తీసుకొస్తున్నాం. దీనికోసం 56 కోట్లు కేటాయిస్తున్నామని” చవాన్ వెల్లడించారు.. నాడు బొగ్గు గనులను జాతీయం చేయడం వల్ల దేశంలో కిందన రంగం అభివృద్ధి చెందింది.. ఆ నిర్ణయం దేశ ఆర్థిక స్థితిపై తీవ్రమైన ప్రభావం చూపించాయి.. నాడు ప్రధానమంత్రిగా ఉన్న ఇందిరాగాంధీ ఈ బడ్జెట్ ను బ్లాక్ బడ్జెట్ గా పేర్కొన్నారు. నాడు తీసుకున్న నిర్ణయాలు, ప్రణాళికలు దేశ అభివృద్ధిపై ప్రభావం చూపించాయి. అనిశ్చితి నుంచి.. పెట్టుబడులను కోల్పోయే భయం నుంచి.. వృద్ధి తగ్గడం నుంచి ఉపశమనం కల్పించాయి. ఆ తర్వాత ప్రభుత్వం ఖర్చులను పూర్తిగా తగ్గించుకు. ఆర్థిక క్రమశిక్షణను పాటించింది. ఫలితంగా దేశంలో తాత్కాలిక పేదరికాన్ని తగ్గించడానికి నాటి బడ్జెట్ ఒక సంజీవని లాగా పని చేసింది.ఇక 2025లో బడ్జెట్ గురించి రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఆర్థిక విధానాలు, ప్రణాళికలపై ప్రభుత్వం మరింత లోతుగా వెళుతున్నట్టు తెలుస్తోంది. ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెడతారు.. బడ్జెట్ కోసం ఇప్పటికే వివిధ రంగాల నుంచి, పరిశ్రమల అధిపతుల నుంచి ప్రభుత్వం ప్రతిపాదనలను స్వీకరించింది.. అయితే ఈసారి బడ్జెట్లో పన్ను మినహాయింపు, చైనా నుంచి వచ్చే వస్తువులపై విధించే సుంకాలే ప్రధాన అంశాలుగా ఉంటాయని తెలుస్తోంది.2020 నాటి బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కొత్త పన్ను విధానం ద్వారా పన్ను రేట్లను తగ్గించారు. అందులో చాలా మినహాయింపులు ఇచ్చారు. దీంతో పన్నుల ప్రక్రియను సులభతరం చేశారు. సంప్రదాయ పన్ను ప్రయోజనాలను వదులు కోవడానికి సిద్ధంగా ఉన్న వారికి స్వల్ప పన్ను రేట్లు ఇస్తామని వాగ్దానం చేశారు. దీంతో ప్రత్యామ్నాయంగా ఆరు శ్లాబ్‌లతో కూడిన పన్ను విధానాన్ని తీసుకు వచ్చారు. అయితే 2021, 2022 బడ్జెట్‌లో కొత్త పన్ను విధానం అమలు చేయలేదు. కానీ 2023 బడ్జెట్‌లో గణనీయమైన మార్పులను తీసుకు వచ్చారు. ఇక 2024 బడ్జెట్‌లో మాత్రం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. మరి ముఖ్యంగా జీతం తీసుకునే ఉద్యోగులు, పెన్షనర్లకు లబ్ధి చేకూర్చారు. దీంతో స్టాండర్డ్ డిడక్షన్ రూ. 75,000కి పెంచారు. అలాగే ప్రైవేట్ రంగంలో పని చేసే ఉద్యోగులు.. నేషనల్ పెన్షన్ సిస్టమ్‌లో పెట్టుబడుల కోసం వారి ప్రాథమిక జీతంలో 14% వరకు తగ్గింపునకు అర్హులుగా నిర్ణయించారు.అయితే 2025లోఇంకా సరళతరమైన పన్నువిధానాన్ని తీసుకొస్తారన్న అంచనాతో పాటు గంపెడాశతో ఉన్నారు ఉద్యోగులు. మామూలుగా వేతన జీవుల వెతలు తీరాలంటే.. ప్రస్తుత స్లాబ్ విధానంలో కొన్ని మార్పులు చేయాలని కోరుతున్నారు. రూ. 10లక్షల లోపు ఆదాయం ఉన్న వారికి టాక్స్ లేకుండా.. రూ. 10లక్షలకు పైన ఉన్నవారికి మాత్రమే టాక్స్ విధించాలని కోరుతున్నారు. అంటే రూ. 10లక్షలకు పైగా ఆదాయం ఉన్నవారికి 10శాతం రూ. 20లక్షలకు పైగా ఉన్నవారికి 20శాతం.. రూ. 30లక్షలకు పైగా ఉన్నవారికి 30శాతం టాక్స్ విధానం ప్రవేశపెడితే అన్ని వర్గాలకు లాభదాయకమని ప్రజల నుంచి వస్తున్న ప్రధాన డిమాండ్.ఐటీ ఫైల్ చేసినవాళ్ల లెక్కలు చూస్తే.. 2014లో 3కోట్ల 65లక్షలమంది ఐటీ ఫైల్ చేయగా.. అది 2024కు రెట్టింపు అయింది. గతేడాది 7కోట్ల 53లక్షలమంది ఐటీ రిటర్న్ ఫైల్ చేశారు. ఐటీ ఫైల్ చేసిన వాళ్లు డబుల్ అయితే.. ప్రభుత్వానికి టాక్స్ రూపంలో వచ్చే ఆదాయం నాలుగు రెట్లు పెరిగింది. 2019–20కాలంలో కార్పొరేట్ పన్ను రూ. 5లక్షల56వేల 876 కోట్లుంటే.. ఆదాయ పన్ను రూ. 4లక్షల95వేల 654కోట్లు మాత్రమే ఉండేది. అయితే కేంద్రం తీసుకొచ్చిన కొత్త పన్ను విధానం.. ఉద్యోగుల్లో కలిగిన అవేర్‌నెస్ కారణంగా తర్వాత ఏడాది నుంచి ఇన్‌కం టాక్స్ రెవెన్యూ పెరుగుతూ వచ్చింది. కేవలం ఈ నాలుగేళ్లలోనే ఆదాయం పన్ను మూడింతలు పెరిగింది. 2023–24 పన్ను వసూళ్ల లెక్కలు చూస్తే.. ఇన్‌కం టాక్స్ రూ. 11లక్షల 56వేల కోట్లయింతే.. కార్పొరేట్ పన్ను వసూళ్లు రూ. 10లక్షల కోట్లు మాత్రమే.ఆదాయంపన్ను వసూళ్లు నాలుగురెట్లు పెరిగితే.. కార్పొరేట్ పన్ను వసూళ్లు నానాటికీ తగ్గుతూ వస్తున్నాయి. 2019 నుంచి 2022వరకు ఇన్‌కమ్ ట్యాక్స్ కంటే కార్పొరేట్ పన్ను వసూళ్లే అధికంగా ఉండేవి. కానీ ఇప్పుడు సీన్ మారింది. దీనికి మెయిన్ రీజన్ డిజిటల్ ఎకానమీ పెరగడమే. గతంలో కంటే.. ఇప్పుడు ఏ ట్రాన్సాక్షన్ జరిగినా ఐటీ నోటీస్ కు వెళ్తోంది. ఏ ట్రాన్సాక్షన్ జరిగినా పాన్ కార్డ్ మేండేటరీ కావడంతో.. డైరెక్ట్‌గా ఐటీకి ఇన్ఫర్మేషన్ చేరుతోంది. అంతేకాదు ప్రాపర్టీ సేల్‌లో కూడా పాన్‌కార్డ్ తప్పనిసరి చేసింది ప్రభుత్వం. అలాగే రూ. 50లక్షలు దాటిన ఏ కొనుగోలు అయినా 1శాతం టీడీఎస్ తప్పనిసరి చేసింది. రిజిస్ట్రేషన్ ఆఫీసు నుంచి ఐటీ డిపార్ట్‌మెంట్‌కు డిఫాల్ట్‌గా డేటా షేరింగ్ జరుగుతుండడంతో ఎక్కడ ఏ భారీ ట్రాన్సాక్షన్ జరిగినా ఆదాయ పన్ను శాఖ అధికారులకు తెలిసిపోతోంది. అంతేకాదు 2023లో ఐటీ శాఖ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌ను అడాప్ట్ చేసుకోవడంతో.. ప్రతి లెక్కా పక్కాగా ఐటీకి తెలిసిపోతోంది. అందుకే భారీగా పన్ను ఆదాయం పెరిగినట్లు నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం రూ. 10లక్షల వరకు ట్యాక్స్ మినహాయిస్తే ప్రభుత్వంపై రూ. 50వేల నుంచి రూ. లక్షకోట్ల వరకు భారం పెరిగే అవకాశం ఉంది. అయినా కేంద్రం వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెంచేందుకు స్లాబ్ సిస్టమ్‌లో చేంజ్ తీసుకురావచ్చన్న చర్చ జరుగుతోంది.భారత్–బ్రిటన్‌ను పక్కకు తోసి ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. ఇదెలా సాధ్యపడింది? ఇందులో కేంద్ర ప్రభుత్వ చొరవ ఉందంటున్నారు నిపుణులు. గత 20ఏళ్లలో ఇతర దేశాలకంటే భారత్ ఐటీ రంగంలో వడివడిగా ముందుకు సాగింది. ఐటీ ఆధారిత సేవలు, ఉత్పత్తుల రంగంలో భారత్ అగ్రగామిగా ఉంది. సేవల రంగంలో కూడా మిగతా అభివృద్ధి చెందిన దేశాల కంటే భారత్ అగ్రస్థానంలో కొనసాగుతోంది. అయితే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఎక్కువగా ఐటీ, సేవల రంగాల్లోనే వస్తున్నాయి. ఇతర కీలక రంగాలలో ఎఫ్‌డీఐలను ఆకర్షించాల్సిన అవసరం ఉంది. ఉత్పత్తిరంగంలో వృద్ధి ఆశాజనకంగా లేదు. ఈ రంగాలపై కేంద్రం ఫోకస్ పెంచాల్సిన అవసరం ఉందంటున్నారు నిపుణులు. ఉద్యోగాల సృష్టి చేయలేని ఆర్థికాభివృద్ధి వల్ల ఎటువంటి లాభం లేదని గత కొన్నేళ్ల అనుభవాలు తెలియజేస్తున్నాయి. ఉపాధి, ఉద్యోగాలు లేకుండా ఉన్న యువత సంఖ్య 20కోట్లుగా ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. దీనిపైనా ప్రభుత్వం దృష్టిపెట్టాల్సిన అవసరం ఉంది.2008, 2009 సంవత్సరాలలో భారత్ అత్యధిక స్థాయిలో ప్రత్యక్ష విదేశీ పెట్టుబడుల్ని, 2.5 శాతం జీడీపీ మేర ఆకర్షించింది. కానీ, ఆ మొత్తం క్రమంగా తగ్గిపోతూ 2021 నాటికి 1.4 శాతానికి చేరింది. నిరుద్యోగిత పెరుగుదల వల్ల ప్రజల పొదుపు గణనీయంగా పడిపోయింది. క్యాపిటల్ ఫార్మేషన్‌లో కీలకమైన పొదుపు మొత్తాలు సన్నగిల్లడంతో.. కేంద్ర ప్రభుత్వం అధిక వడ్డీ రేట్లకు వివిధ మార్గాల ద్వారా అప్పులు తెచ్చుకొంటోంది. అయితే 2023నుంచి మళ్లీ పెట్టుబడులు గాడిలో పడినట్లు గణాంకాలు చెబుతున్నాయి. పరిశ్రమలు, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక శాఖ లెక్కల ప్రకారం 2024?25 తొలి అర్ధభాగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు భారీగా ఎగిశాయి. ఏప్రిల్?సెప్టెంబర్‌లో 29.79 బిలియన్ డాలర్లు అంటే రూ. 2.4 లక్షల కోట్లు వచ్చాయి. ప్రధానంగా సర్వీసులు, కంప్యూటర్, టెలికం, ఫార్మా రంగాలకు పెట్టుబడులు పెరిగినట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. గతేడాది ఇదే కాలంలో 20.5 బిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐలు మాత్రమే లభించాయి. ఈ ఏడాది రెండో త్రైమాసికం జులై?సెప్టెంబర్ లో ఎఫ్‌డీఐలు 43 శాతం వృద్ధితో 13.6 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇది ఓరకంగా నిరుద్యోగితను తగ్గించే అవకాశం ఉంది. అయితే బడ్జెట్‌లో పరిశ్రమలకు ఉంకా ఊతం వచ్చేలా నిర్ణయాలు తీసుకోవాలని వ్యాపారవేత్తలు మాట.

# యుక్తవయసులోనే రక్తపోటు, మధుమేహం సమస్యలు

## అనారోగ్యకర ఆహారం, జీవనశైలి దుష్ఫలితాలు

## కొలన్ లేదా రెక్టమ్ కేన్సర్ ముప్పు



వయసు మీద పడుతుంటే అనారోగ్య సమస్యలు పలకరిస్తుండడం సహజం. కాల క్రమేణా కణాల నష్టం కారణంగా ఇవి తలెత్తుతాయి. అంటే, యుక్త వయసులో ఉన్న వారికి వ్యాధుల ముప్పు ఉండదని కాదు. అనారోగ్యకర జీవనశైలి కారణంగా కొన్ని రకాల వ్యాధులు చుట్టుముట్టే ప్రమాదం యువతీ యువకులకు సైతం ఉంటుంది.

**రక్తపోటు**

రక్తపోటు ఆరోగ్యవంతులైన వారిలో 120/80 ఉండాలి. అయితే, దీనిని మించి అధిక రక్తపోటుకు గురైతే మాత్రం అది గుండె ఆరోగ్యాన్ని, మూత్రపిండాల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. గుండె పోటు లేదా బ్రెయిన్ స్ట్రోక్ రిస్క్ ను ఎదుర్కోవాల్సి వస్తుంది. కుటుంబంలో గుండె జబ్బుల చరిత్ర ఉంటే చిన్న వయసులోనే వారసుల్లో ఇవి కనిపించొచ్చు. ఇటీవలి కాలంలో మనం 40–50 ఏళ్ల మధ్యలో సెలబ్రిటీల మరణాలు చూస్తున్నాం. యువతీ యువకులు డ్యాన్స్ చేస్తూ కుప్పకూలిపోవడం కనిపిస్తోంది. గుండెకు సంబంధించి ఎక్కువ ముప్పు కలిగించే వాటిల్లో అధిక రక్తపోటు ఒకటి. అందుకే కనీసం మూడు లేదా ఐదు నెలలకు ఒకసారి బీపీ చెక్ చేయించుకోవాలి.

**టైప్ 2 మధుమేహం**

టైప్ 2 మధుమేహం రిస్క్ కూడా యువతీ యువకుల్లో పెరుగుతోంది. 14 నుంచి 25 ఏళ్ల వయసులోపు వారిలో ఈ కేసులు 20 శాతం పెరిగినట్టు గణాంకాలు చెబుతున్నాయి. మధుమేహం బారిన పడిన వారు దీన్ని నియంత్రణలో పెట్టుకోకపోతే అది శరీరంలోని కీలక అవయవ వ్యవస్థను దెబ్బతీస్తుంది.

**ఆస్టియో పోరోసిస్**

చిన్న వయసులో ఎముకల సాంద్రత ఎక్కువగా ఉంటుంది. 35 ఏళ్లకు వచ్చిన తర్వాత ఎముకలు ఈ సాంద్రతను క్రమంగా కోల్పోతుంటాయి. ఆస్టియోపోరోసిస్ సమస్య బారిన పడిన వారిలో ఇది మరింత వేగంగా జరుగుతుంది. అంటే ఎముకలను బలహీన పరుస్తుంది. దీంతో ఫ్రాక్చర్ల ముప్పు పెరుగుతుంది. జారి పడిపోయినా, బ్యాలన్స్ తప్పినా ఫ్రాక్చర్ల బారిన పడుతుంటారు. సాధారణంగా 50 ఏళ్ల పైబడిన వారిలో ఈ రిస్క్ ఎక్కువ. కానీ నేటి జీవనశైలితో 30, 40 ఏళ్లల్లోనూ దీని బారిన పడుతున్నారు.

**బవెల్ కేన్సర్**

**దీన్నే పేగు కేన్సర్ అని కూడా అంటారు. చిన్న పేగు, పెద్ద పేగు, పురీష నాళం (రెక్టమ్)లో ఎక్కడైనా ఇది రావచ్చు. దీనికి కచ్చితమైన కారణాలను ఇప్పటికీ గుర్తించలేదు. కాకపోతే అతిగా మద్యం సేవించే వారు, ఫైబర్ లేని ఆహారం తీసుకునే వారికి రిస్క్ ఎక్కువని పలు అధ్యయనాల్లో గుర్తించారు. ఎక్కువగా యుక్తవయసులో వారు దీని బారిన పడుతున్నారు. 1950ల్లో పుట్టిన వారితో పోలిస్తే 1990ల్లో పుట్టిన వారికి దీని రిస్క్ రెట్టింపు ఉంటుందట.**

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటూ, రోజువారీ వ్యాయామం చేస్తూ నిశ్చలమైన జీవనశైలికి దూరంగా ఉండాలి. ఉప్పు, చక్కెర వినియోగాన్ని తగ్గించాలి. పీచు పదార్థాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మద్యపానం, సిగరెట్లకు స్వస్తి చెప్పాలి. ఏడాదికోసారి అయినా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చు.



**35 శాతం మందికి బీపీ**

**ఐసీఎంఆర్ నివేదిక వెల్లడి**

**కొంత మెరుగ్గా తెలుగు రాష్ట్రాల పరిస్థితి**

# దేశ జనాభాలో 11 శాతం మందికి మధుమేహం

దేశంలో మధుమేహ బాధితుల సంఖ్య వేగంగా పెరిగిపోతోందని, బీపీ బాధితులు కూడా ఎక్కువేనని ఇండియాస్ మెటబాలిక్ హెల్త్ రిపోర్ట్ (ఐసీఎంఆర్) వెల్లడించింది. జనాభాలో 11 శాతం మందికి మధుమేహం ఉందని పేర్కొంది. మరో 15 శాతం మంది ప్రీడయాబెటిక్ స్టేజిలో ఉన్నారని తెలిపింది. బీపీతో బాధపడుతున్న వారి సంఖ్య తక్కువేం కాదని, మొత్తంగా 35.5 శాతం మంది రక్తపోటు బాధితులేనని వెల్లడించింది. దేశవ్యాప్తంగా నిర్వహించిన అధ్యయనంలో ఈ వివరాలు బయటపడ్డాయని తెలిపింది. ఈ పరిశోధనా ఫలితాలను లాన్సెట్ జర్నల్ కూడా ప్రచురించింది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో అసాంక్రమిక వ్యాధుల భారాన్ని అంచనా వేయడానికి ఈ అధ్యయనం చేపట్టినట్లు ఐసీఎంఆర్ శాస్త్రవేత్తలు తెలిపారు. ఇందులో భాగంగా 1,13,043 మంది నుంచి నమూనాలు సేకరించి, విశ్లేషించామని వివరించారు. ఈ నివేదిక ప్రకారం.. మధుమేహం, బీపీ బాధితుల విషయంలో తెలుగు రాష్ట్రాల పరిస్థితి కొంతవరకు మెరుగ్గానే ఉందని చెప్పారు. మధుమేహ బాధితులు ఎక్కువగా గోవా, పుదుచ్చేరి, కేరళ, చండీగఢ్, ఢిల్లీలలో ఉన్నారని, ఈ జాబితాలో తెలంగాణ 17వ స్థానంలో, ఆంధ్రప్రదేశ్ 19వ స్థానంలో నిలిచాయని తెలిపారు. తెలంగాణలో 9.9 శాతం, ఏపీలో 9.5 శాతం మంది మధుమేహంతో బాధపడుతున్నారని చెప్పారు.

# సిద్ధి యొక్క డింపుల్స్ మరియు లెహంగా పర్ఫెక్ట్ పెయిర్ మేక్



# న్యూ ఇయర్.. న్యూ మూవీస్.. రకుల్ బౌన్స్ బ్యాక్?



హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ గురించి అందరికీ తెలిసిందే. ఒకప్పుడు టాలీవుడ్ సినీ ఇండస్ట్రీని ఓ రేంజ్ లో ఏలిన ముద్దుగుమ్మ తన యాక్టింగ్ తో మంచి ఫ్యాన్ బేస్ సంపాదించుకున్నారు. దాదాపు తెలుగులో అందరి స్టార్ హీరోలతో నటించి మెప్పించారు. బాక్సాఫీస్ వద్ద అనేక హిట్స్ అందుకుని సత్తా చాటారు రకుల్. అయితే రకుల్.. తెలుగు సినిమా చేసి చాలా గ్యాప్ వచ్చేసింది. మూడేళ్లు దాటిపోయింది. చివరగా 2021లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన కొండపొలం మూవీలో కనిపించారు. ఆ తర్వాత ఒక్క తెలుగు చిత్రంలో కూడా సందడి చేయలేదు. ఇప్పుడు బాలీవుడ్ లో బిజీగా గడుపుతూ వరుస చిత్రాలు చేస్తున్నారు. కానీ 2024లో రకుల్.. తన సినిమాలతో మెప్పించలేకపోయారు. అటు నార్త్.. ఇటు సౌత్.. ఎక్కడా కూడా ఆమె సౌండ్ వినిపించలేదు. కోలీవుడ్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహించిన భారతీయుడు-2 మూవీతో తెలుగు, తమిళ భాషల్లో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. కానీ అనుకున్న స్థాయిలో హిట్ అందుకోలేకపోయారు.
కోలీవుడ్ మూవీ అయలాన్ కూడా నిరాశపరిచింది. అయితే ఆ రెండు సినిమాలు కూడా ఎప్పుడో రిలీజ్ కావాల్సి ఉండగా.. అనేక కారణాల వల్ల వాయిదా పడ్డాయి. చివరకు 2024లో రిలీజ్ అయ్యాయి. కానీ రకుల్ కు నిరాశ ఎదురయ్యేలా చేశాయి. అయితే ప్రస్తుతం నార్త్ లో మూడు సినిమాల్లో నటిస్తున్నారు రకుల్ ప్రీత్ సింగ్.దే దే ప్యార్ దే 2, మేరీ హస్బెండ్ కీ బీవీ, అమీరీ సినిమాల్లో రకుల్ నటిస్తుండగా.. ఆ చిత్రాల్లో ఆమె రోల్స్ చాలా కొత్తగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఆ మూడు సినిమాలు కూడా 2025లోనే ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. అదే సమయంలో సౌత్ లో ఆమె యాక్ట్ చేసిన భారతీయుడు-3.. విడుదలకు సిద్ధంగా ఉంది.ఓటీటీలో నేరుగా రిలీజ్ అవుతుందని వార్తలు వచ్చినా.. రీసెంట్ గా థియేటర్లలోనే భారతీయుడు-3 విడుదల అవుతుందని శంకర్ క్లారిటీ ఇచ్చారు. 2025లోనే రిలీజ్ కానుంది ఆ చిత్రం కూడా. అలా కొత్త ఏడాదిలో రకుల్ ప్రీత్ సింగ్ బౌన్స్ బ్యాక్ ఇవ్వాలని చూస్తున్నారు. మంచి హిట్స్ అందుకోవాలని తహతహలాడుతున్నారు. మరి రకుల్ కొత్త చిత్రాలు ఎలా ఉంటాయో? ఆమె ఎలాంటి హిట్స్ అందుకుంటారో వేచి చూడాలి.

# త్రిప్తి డిమ్రీ యొక్క దుస్తులు చూడటానికి చాలా ఆనందంగా ఉన్నాయి



## పిక్ టాక్ : బాబోయ్ ఈ ఫోజ్ ఏంటి అమ్మడు?



'హెూరా హెూరీ' సినిమాతో టాలీవుడ్‌లో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ దక్ష నాగర్కర్. ఈ ఉత్తరాది ముద్దుగుమ్మ టాలీవుడ్‌లో ఓ రేంజ్‌లో సినిమాలు చేయాలని ఆశ పడింది. కానీ అమ్మడికి అవకాశాలు కలిసి రాలేదు. టాలీవుడ్‌లో మొదటి సినిమాతోనే ఫ్లాప్ పడటంతో తదుపరి సినిమా కోసం దాదాపు మూడేళ్లు వెయిట్ చేయాల్సి వచ్చింది. చాలా గ్యాప్ తర్వాత 'హుషారు' అనే సినిమాలో నటించింది. ఆ సినిమా పర్వాలేదు అనిపించింది. అయినా పెద్దగా ఆఫర్లు రాలేదు. హీరోయిన్‌గా అవకాశాలు కష్టమే అనుకుని క్యారెక్టర్ ఆర్టిస్టుగా చేసేందుకు ఫిక్స్ అయిన ఈ అమ్మడు వచ్చిన ప్రతి ఆఫర్‌ని సద్వినియోగం చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. 2021లో జాంబీ రెడ్డి సినిమాలో కీలక పాత్రలో నటించడం ద్వారా ఆకట్టుకున్న ఈ అమ్మడు ఆ తర్వాత 'బంగార్రాజు' సినిమాలో ఐటెం సాంగ్‌లో నటించింది. ఆ తర్వాత రవితేజ 'రావణాసుర' సినిమాలోనూ మెరిసింది. కానీ ఏ సినిమాతోనూ ఈ అమ్మడికి బ్రేక్ దక్కలేదు. గత ఏడాది రెండు సినిమాలతో వచ్చినా పెద్దగా ఆకట్టుకోలేక పోయింది. ప్రస్తుతం ఈ అమ్మడి చేతిలో పెద్దగా సినిమాలు ఏమీ లేవు. అయితే సోషల్ మీడియా ద్వారా ఈమె షేర్ చేసే అందమైన ఫోటోలతో ఎప్పుడూ వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. ఈమె షేర్ చేసే ఫోటోల కారణంగా మళ్లీ సినిమాల్లో ఆఫర్లు దక్కించుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.
తాజాగా ఇన్‌స్టా ద్వారా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోలు చూపు తిప్పనివ్వడం లేదు. మిలియన్ ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న ఈ అమ్మడు రెగ్యులర్‌గా స్కిన్ షోతో పాటు అద్భుతమైన గ్లామర్ ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. అదే సమయంలో ఇలాంటి అందమైన ఫోటోలను అభిమానులతో పంచుకుంటూ ఉంటుంది. సన్ లైట్‌కి ఆపోజిట్‌లో కెమెరా పెట్టి రాయల్ ఫోజ్‌లో కూర్చున్న ఈ అమ్మడి ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈ విభిన్నమైన క్రియేటివ్ క్లిక్స్‌కి నెటిజన్స్ నుంచి పాజిటివ్ రెస్పాన్స్ దక్కింది. తక్కువ సమయంలోనే వేలాది మంది ఫోటోలకు లైక్ చేసి షేర్ చేస్తున్నారు. బాబోయ్ ఈ ఫోజ్ ఏంటి అమ్మడు అంటూ నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు.ఆ మధ్య నాగ చైతన్యతో ఒక ఫన్నీ వీడియోతో వైరల్ కావడంతో ఈ అమ్మడికి మంచి రోజులు వచ్చాయని అంతా భావించారు. కానీ అనూహ్యంగా ఈ అమ్మడికి ఆ తర్వాత కూడా పెద్దగా ఆఫర్లు రాలేదు. దాంతో వచ్చిన చిన్నా చితకా ఆఫర్లతో కెరీర్‌ను నెట్టుకు వస్తుంది. ఇప్పటికే ఇండస్ట్రీలో అడుగు పెట్టి దశాబ్ద కాలం దాటింది. అయినా సరైన బ్రేక్ దక్కలేదు. కానీ ఇలాంటి అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉండటం వల్ల వార్తల్లో నిలుస్తూ అప్పుడప్పుడు అయినా ఆఫర్లు దక్కించుకుంటుంది. ఇకపై అయినా ఈ అమ్మడికి టాలీవుడ్ లేదా ఇతర భాషల్లో సినీ ఆఫర్లు వస్తాయేమో చూడాలి.